# వేములవాడ మున్సిపల్ లో చైర్మన్ పుల్కం రాజు అధ్యక్షతన బడ్జెట్ సమావేశం.




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
గురువారం 2, ఏప్రిల్, 2026 | 11 పేజీలు

# అనుమతులు లేకుండా పునర్నిర్మాణమా..?

**- కోరుట్లలో ఆనంద్ షాపింగ్ మాల్‌పై సంచలన ఆరోపణలు**




**కోరుట్ల,ఏప్రిల్ 01 ప్రజా జ్యోతి**
కోరుట్ల పట్టణంలోని కల్లూర్ రోడ్డులో గల ఆనంద్ షాపింగ్ మాల్‌పై తీవ్రమైన ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నాలుగేళ్ల క్రితం అగ్నిప్రమాదంలో పూర్తిగా దెబ్బతిన్న ఈ భవనం, తాజాగా ఎటువంటి స్పష్టమైన అనుమతులు లేకుండానే మరమ్మత్తులు చేపట్టినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ పరిణామం ప్రజల్లో భయాందోళనలు రేకెత్తిస్తోంది.

**– ఆర్టిఐ లో అనుమతులు లేవని స్పష్టం**

కోరుట్ల పట్టణ మైనారిటీ నాయకుడు మొయిజుర్ రహమాన్ సమాచార హక్కు చట్టం ఆర్టిఏ ద్వారా 28/08/2024న మున్సిపల్ అధికారులను సంప్రదించగా, ఈ భవన మరమ్మత్తులకు ఎలాంటి అనుమతులు జారీ చేయలేదని వారు స్పష్టం చేశారు.అలాగే 27/11/2024న బిల్డింగ్ ఫిట్నెస్ సర్టిఫికెట్‌పై ప్రశ్నించగా, అది ఫైర్ అండ్ సేఫ్టీ విభాగం పరిధిలోకి వస్తుందని చెప్పి బాధ్యతను తప్పించుకునే ప్రయత్నం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.

**– ఫైర్ డిపార్ట్‌మెంట్ కూడా ఫిట్నెస్ సర్టిఫికెట్ నిరాకరణ**

06/01/2025న ఫైర్ అండ్ సర్వీసెస్ శాఖను సంప్రదించగా, వారు కూడా ఈ భవనానికి ఎలాంటి ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇవ్వలేదని వెల్లడించారు. రెండు శాఖల నుంచి వచ్చిన 2లో..

# జమ్మికుంటలో ఆర్‌పీల కమీషన్ దందా.. అధికారుల కఠిన హెచ్చరిక

- ప్రజాజ్యోతి వార్త కథనానికి స్పందించిన అధికారులు
- అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం
- మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్
- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్




జమ్మికుంటలో ఆర్పీల
కమిషన్ దందా..

**జమ్మికుంట, ఏప్రిల్ 1 (ప్రజాజ్యోతి):**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో మహిళా సంఘాల రుణాలపై ఆర్‌పీలు కమీషన్లు దందాపై ప్రజా జ్యోతిలో మంగళవారం ప్రచురితమైన వార్తా కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మహ్మద్ అయాజ్, ఆర్‌పీలతో బుధవారం అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ... మహిళా సంఘాలకు రుణాలు అందించే ప్రక్రియలో ఎలాంటి అవినీతికి పాల్పడిన లోన్లు అందిస్తూ కమిషన్ ఇవ్వాలని డిమాండ్ చేసిన సహించమని తెలిపారు. రుణాల మంజూరులో కమీషన్లు డిమాండ్ చేసినా, తీసుకున్నా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళా సంఘాల సభ్యులను ఎవరైనా భయపెట్టి, తప్పుదోవ పట్టించి డబ్బులు వసూలు చేస్తే వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. బాధితులకు పూర్తి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.అదేవిధంగా, రుణాల ప్రక్రియ పారదర్శకంగా ఉండేలా ప్రత్యేక పర్యవేక్షణ చేపడతామని తెలిపారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. మహిళా సంఘాల సభ్యులు పడుతున్న ఇబ్బందిని దృష్టిలో పెట్టుకొని ప్రజా జ్యోతిలో వార్తా కథనం ఇచ్చినందుకు ప్రజా జ్యోతి కి, స్పందించిన అధికారులకు మహిళా సంఘ సభ్యులు ధన్యవాదాలు 2లో..



# ధర్మారంలో కలెక్టర్ తో కలిసి మంత్రి అడ్లూరి పర్యటన



2లో..

**కలెక్టర్,విద్యార్థులతో కలిసి కేకు కట్ చేసిన మంత్రి అడ్లూరి**

ధర్మారం,ఏప్రిల్1(ప్రజా జ్యోతి న్యూస్):ధర్మారం మండలంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు.ధర్మారం మినీ గురుకుల పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.పాఠశాలలో పూర్తయిన నూతన కిచెన్ షెడ్డును ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ,మినీ గురుకుల గిరిజన విద్యార్థులతో కలిసి లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి కేక్ కట్ చేశారు. కలెక్టర్,అధికారులు,ప్రజాప్రతినిధులు,నాయకులు విద్యార్థులు మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.గురుకుల పాఠశాల విద్యార్థులకు సైకిళ్ళు,పరీక్ష సామాగ్రి మంత్రి అందజేశారు. అధికారులు మంత్రి అడ్లూరిని గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. మండలంలోని గురుకుల పాఠశాలలో వచ్చే విద్య సంవత్సరం నుండి పదవ తరగతి వరకు అప్ గ్రేడ్

# సమిష్టి కృషితో ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి

**- ఆర్జీ-3 జీఎం సుంకర.మధుసూదన్**

**రామగిరి, ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి) :**
సమిష్టి కృషితోనే ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించవచ్చుని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర.మధుసూదన్ తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఓసీపీ-2 ఉపరితల గనికి నిర్దేశించిన ఉత్పత్తి, రవాణా లక్ష్యాలను విజయవంతంగా సాధించిన సందర్భంగా బుధవారం నిర్వహించిన అభినందన సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగులను ప్రత్యేకంగా అభినందిస్తూ, సమిష్టి కృషి, క్రమశిక్షణతో పనిచేయడం వల్లే ఈ స్థాయి ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. యాజమాన్యం నిర్దేశించిన 30 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 29.35 లక్షల టన్నుల ఉత్పత్తి సాధించడం గర్వకారణమని, అలాగే 29.34 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసి రికార్డు స్థాయి ఫలితాలు నమోదు చేయడం విశేషమని అన్నారు. ఈ విజయాల్లో ప్రతి ఉద్యోగి పాత్ర కీలకమని గుర్తుచేస్తూ, భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు. భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ పనులు నిర్వహించాల్సిన అవసరం ఉందని, ప్రమాదాల నివారణకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. గనుల్లో ఉపయోగిస్తున్న యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవడంతో పాటు, చిన్నపాటి లోపాలు వచ్చిన వెంటనే మరమ్మతులు పూర్తి చేసి యంత్రాలను ఎప్పటికప్పుడు 2లో..

# అనుమతులు లేకుండా పునర్నిర్మాణమా..?





మొదటి పేజీ తరువాయి

విభిన్న సమాధానాలు అధికారుల నిర్లక్ష్యాన్ని బహిర్గతం చేస్తున్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

**– భారీ శబ్దంతో షట్టర్ కూలిపోవడం కలకలం**

ఇటీవల మంగళవారం ఈ భవనంలోని ప్రధాన షట్టర్ ఒక్కసారిగా కూలిపోవడంతో కలకలం రేగింది. అదృష్టవశాత్తు ఎవరూ సమీపంలో లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. అయితే కస్టమర్లు, కార్మికులు భయంతో పరుగులు తీసిన ఘటన పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది.

**– లోపల ప్రమాద సంకేతాలున్నాయా..? ప్రజల్లో ఆందోళన**

బయటకు మెరుగులు దిద్దిన ఈ భవనం లోపల మాత్రం భద్రతా లోపాలు ఉన్నాయా? భవిష్యత్తులో పెద్ద ప్రమాదం సంభవించే అవకాశం ఉందా? అనే ప్రశ్నలు ప్రజల్లో ఉత్కంఠ రేపుతున్నాయి.

**– అనుమతులు ఎవరు ఇచ్చారు..? కీలక ప్రశ్నలు**

ఈ భవన పునర్నిర్మాణానికి అనుమతులు ఎవరు ఇచ్చారు?ఫిట్నెస్ సర్టిఫికెట్, ఎన్ఓసి ఎలా పొందబడ్డాయి?అధికారుల నిర్లక్ష్యం ఉందా? లేక అవినీతి జరిగిందా?అనే ప్రశ్నలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి.

**– సమగ్ర విచారణకు ప్రజల డిమాండ్**

ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**– అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి మొయిజుర్ రహమాన్**

మైనారిటీ నాయకుడు మొయిజుర్ రహమాన్ మాట్లాడుతూ ఈ భవనానికి సంబంధించిన ప్రమాదాలపై ముందుగానే ఆర్టిఐ ద్వారా అధికారులను అప్రమత్తం చేయడానికి ప్రయత్నించాను. అయినప్పటికీ సరైన స్పందన రాలేదు. ఇటీవల జరిగిన ఘటన వారి నిర్లక్ష్యానికి నిదర్శనం. ఇకపై ఇలాంటి ఘటనలు జరగకుండా సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు.

# ధర్మారంలో కలెక్టర్ తో కలిసి మంత్రి అడ్లూరి పర్యటన

మొదటి పేజీ తరువాయి

చేస్తామని మంత్రి తెలిపారు. ధర్మారంలో ఐటిఐ కళాశాల మంజూరు చేశామని, డిగ్రీ కళాశాల మంజూరికి చర్యలు చేపడతామని తెలిపారు. ధర్మపురి నియోజకవర్గంలోని రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలు మంజూరైనదని మంత్రి తెలిపారు.మంత్రి వెంట గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ జక్కని శ్రీలత, ధర్మారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి గాగిరెడ్డి తిరుపతిరెడ్డి,ఏఎంసి చైర్మన్ రూపుల నాయక్,పార్టీ జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు ధ్యాగేటి ఉదయ్ కుమార్, కాడే సూర్యనారాయణ, రాజేశం గౌడ్,కొడారీ అంజన్న, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# వేములవాడ మున్సిపల్ లో చైర్మన్ పుల్కం రాజు అధ్యక్షతన బడ్జెట్

మొదటి పేజీ తరువాయి

**- హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్.**

**వేములవాడ,ఏప్రిల్,1:ప్రజాజ్యోతి**

పారిశుధ్య పనులు, నీటి సరఫరా పకడ్బందీగా చేయాలివేములవాడ మున్సిపల్ కౌన్సిల్ మెరుగైన సేవలు అందించాలిపన్నులు 100 శాతం వసూలు చేయించాలివేములవాడ మున్సిపల్ పరిధిలో నిత్యం పారిశుధ్య పనులు, నీటి సరఫరా పనులు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ మున్సిపల్ బడ్జెట్ సమావేశాన్ని మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో బుధవారం నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై మాట్లాడారు. అందరి సహకారంతో ఇటీవల మున్సిపల్ ఎన్నికలు విజయవంతంగా పూర్తి చేశామని, నూతన సభ్యులకు అభినందనలు తెలియజేసారు. వేములవాడ మున్సిపల్ కౌన్సిల్ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.

బడ్జెట్ మీటింగ్ చాలా కీలకమని, రెవెన్యూ వ్యయంలో భాగంగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు, కరెంట్ బిల్లులు, రుణాల చెల్లింపు, పారిశుధ్య పనులకు చెల్లింపులు, ఇతర ఖర్చులు ఉంటాయని, తప్పనిసరిగా 10 శాతం గ్రీన్ బడ్జెట్ ఖర్చు చేయాలని స్పష్టం చేశారు. నర్సరీల నిర్వహణ, మొక్కల పెంపకం, సంరక్షణకు ఖర్చు చేయాలని సూచించారు. మున్సిపల్ మొత్తం బడ్జెట్ లో 1/3 శాతం విలీన గ్రామాలు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి వినియోగించాలని తెలిపారు. మున్సిపల్ కార్మికులందరికీ వెంటనే బీమా చేయించాలని కమిషనర్ ను ఆదేశించారు. మున్సిపల్ కు రావాల్సిన పన్నులు 100 శాతం వసూలు చేయడంతో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ముందుకు వెళ్తే 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు అవుతాయని వెల్లడించారు. మున్సిపల్ వార్డ్ సభ్యులు తమ పరిధిలో ఇంటి, నీటి పన్ను, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు వసూలు చేసేందుకు సహకరించాలని, అన్ని షాప్ లు లైసెన్స్ తీసుకునేలా చూడాలని సూచించారు. మున్సిపల్ నిధులతో నిర్మించిన భవానాలు అన్ని వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ప్రతి రోజు పారిశుధ్య పనులు పక్కాగా చేయించాలని, తడి, పొడి చెత్త వేరువేరుగా ఇచ్చేలా అవగాహన కల్పించాలని సూచించారు. తడి చెత్తను ఎరువుగా చేసి విక్రయించాలని, పొడి చెత్తను విక్రయిస్తే బల్దియాకు ఆదాయం వస్తుందని తెలిపారు. పార్క్ లు, వైకుంఠధామాలు, పబ్లిక్ టాయిలెట్ల నిర్వహణ పక్కాగా ఉండాలని స్పష్టం చేశారు. వేములవాడ గుడి చెరువు బండ్ పార్క్ ప్రారంభానికి సిద్ధం అవుతుందని, నిర్వహణ పక్కాగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. డీఆర్ సీసీ కేంద్రం పక్కాగా నిర్వహించాలని సూచించారు. నాంపల్లి గుట్టపై ఎయిర్ ఫోర్స్ యుద్ధ విమానం ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. తాగునీటి సమస్య రాకుండా వార్డు సభ్యులు, అధికారులు చూసుకోవాలని తెలిపారు. ఏమైనా మరమ్మత్తు ఉంటే చేయించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.బడ్జెట్ సారాంశం: మున్సిపల్ స్వంత నిధుల నుండి అంచనా ఆదాయం ర ూ. 17.68 కోట్లు గ్రాంట్ల నుండి వచ్చే అంచనా ఆదాయం ర ూ. 9.00 కోట్లు మొత్తం అంచనా ఆదాయం రూ. 26.68 కోట్లుఅంచనా వ్యయం గ్రాంట్లతో సహా రూ. 26.05 కోట్లుమిగులు అంచనా విలువ రూ. 0.60 కోట్లుసమావేశంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, తహసీల్దార్ జయంత్ కుమార్, కౌన్సిలర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా సంగ రంజిత్ కుమార్

**శాలువాతో సన్మానించిన మంత్రి అడ్లూరి**

**ధర్మారం,ఏప్రిల్ 1(ప్రజా జ్యోతి న్యూస్):**

ధర్మారం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా బొట్లవనపర్తి గ్రామ సర్పంచ్ సంగ రంజిత్ కుమార్ యాదవ్ ను మండలంలోని సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సంగ రంజిత్ కుమార్ ను శాలువాతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.అలాగే ఈ కమిటీకి గౌరవాధ్యక్షుడిగా కొడారిమంగ ను నియమించడంతో పాటు మిగతా కార్యవర్గాన్ని కూడా ఎంపిక చేశారు.వైస్ ప్రెసిడెంట్గా బంగుటపు కొమురయ్య,జనరల్ సెక్రటరీగా వీరపాల్ మైదారం, సెక్రటరీగా ఇరుగురల్ల మహేష్,ట్రెజరర్గా డి.రాజు ఎంపికయ్యారు.కార్యవర్గ సభ్యులుగా నందాల మల్లేష్, భుక్యా సంగీత, సున్నం రాజయ్య,కూసా శ్రీ వాణి,కల్వ సుగుణలను నియమించారు.

ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మండల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు.



# సమిష్టి కృషితో ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి



అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఉత్పత్తి పెంపుతో పాటు నాణ్యత, సమయపాలనపై కూడా దృష్టి పెట్టాలని సూచించారు. ఉద్యోగుల ఆరోగ్యం సంస్థ అభివృద్ధికి కీలకమని పేర్కొంటూ, ప్రతి ఉద్యోగి ఆరోగ్యంగా ఉండేందుకు తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. అలాగే 2026-27 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యాలను కూడా ఇదే సమిష్టి కృషితో, భద్రతా ప్రమాణాలను పాటిస్తూ సాధించాలని పిలుపునిచ్చారు. అనంతరం మూడు షిఫ్ట్లలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను ప్రశంసిస్తూ వారికి ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, కోట.రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల.శ్రీనివాస్, ఏరియా ఇంజినీర్ సుధాకర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, ఇంచార్జ్ ఎస్వోటూ జీఎం బి.వి.సత్యనారాయణ, ప్రాజెక్ట్ ఇంజినీర్ చంద్రశేఖర్, ఇంచార్జ్ మేనేజర్ సంపత్ కుమార్, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ వి.సునీల్ ప్రసాద్, పిట్ సెక్రటరీలు సురేష్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లగుట్ట ప్రాంత లో సబ్ రేషన్ సెంటర్ ప్రారంభించిన : అడ్లూరి

**ఏప్రిల్ 01 గొల్లపెల్లి ప్రజాజ్యోతి**



గొల్లపల్లి మండల కేంద్రంలో నల్ల గుట్ట ప్రాంత ప్రజలు ఎన్నో ఏండ్ల నుండి రేషన్ సెంటర్ కోసం ఎన్నో అర్జీలు పెట్టుకున్న గత పాలకులు పట్టించుకోలేరు సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి ఉప సర్పంచ్ గురిజల బుచ్చిరెడ్డి పాలక వర్గం మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక ఎందించి నల్ల గుట్ట బురాల మధ్య పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం నా జీవితం మరిచిపోలేని రోజని ఈ కార్యక్రమనికి సహకరించిన సర్పంచ్ ఉపసర్పంచ్ పాలకవర్గం ఉన్నతాధికారులను అభినందించారుఅదేవిధంగా నల్ల గుట్ట ప్రాంత ప్రజలు ఆనందబాష్పల మధ్య హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి అడ్లూరి కి ధన్యవాదాలు తెలిపారుఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా సంతోష్ గొల్లపల్లి గ్రామ పంచాయతీ పాలకవర్గం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు నల్లగుట్ట ప్రాంత ప్రజలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# లేబర్ కోడ్స్ ఉపసంహరణ వరకు పోరాటం ఉధృతం చేస్తాం

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్య**

**సుల్తానాబాద్, ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి):**

కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని చూస్తున్న 4 లేబర్ కోడ్స్‌ను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం సుల్తానాబాద్ మండలంలోని రైస్ మిల్ కెనాల్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. బ్లాక్ డే సందర్భంగా కార్మికులు నల్ల జెండాలు, బ్యాడ్జీలు ధరించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్య మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక హక్కులను హరించే విధంగా 4 లేబర్ కోడ్స్‌ను అమలు చేయాలని ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. ఈ కోడ్స్ అమలులోకి వస్తే కార్మికులు యజమానుల కటాక్షానికే పరిమితమై, వారి హక్కులు పూర్తిగా దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఏప్రిల్ 1 నుంచి అమలు చేయాలన్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.



తెలంగాణ రాష్ట్రంలో ఈ లేబర్ కోడ్స్ అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని ఆయన కోరారు. దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు పలుమార్లు సమ్మెలు, ఆందోళనలు చేపట్టినా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా నిరంకుశ ధోరణి ప్రదర్శిస్తోందని విమర్శించారు. ఈ పరిస్థితుల్లో కార్మిక వర్గం ఐక్యంగా పోరాటాన్ని మరింత ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కో-కన్వీనర్ మాతంగి రాజమల్లు, రైస్ మిల్ ఆపరేటర్ల సంఘం కార్యదర్శి నౌండ్ల బ్రహ్మచారి, ఉపాధ్యక్షులు కల్లేపెల్లి ప్రసాద్, కొల్లూరు తిరుపతి తదితరులతో పాటు మంజూర్, ప్రభాకర్, శ్రీశైలం, చొప్పరి రాజు, ఓదెలు, బాలకృష్ణ, సుధాకర్ రావు, రాము, కిరణ్, రాజేశం, రమేష్, సారయ్య, అశోక్, మహేందర్, మురళి, అనిల్, సంతోష్, సంపత్, శ్రీధర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త అడ్మిషన్లకై అధ్యాపకుల ప్రచారం

**గంభీరావుపేట ఏప్రిల్ 1(ప్రజా జ్యోతి);**

గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026-20 27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు పెంపొందించడానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుల బృందం విస్తృత స్థాయిలో బుధవారం ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్.వి. విజయలక్ష్మి మాట్లాడుతూ, దోస్తు ద్వారా అడ్మిషన్ పొందడానికి గంభీరావుపేట పరిసర ప్రాంత గ్రామాలలోని విద్యార్థులను మరియు తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పిల్లలను చేర్పించాలని అధ్యాపకుల కు సూచించారు. 2026 -27 విద్యా సంవత్సరానికి బీఏ, బీకాం, బీఎస్సీ ఎంపీసీ, బి ఎస్ సి బి జెడ్ సి ప్రథమ సంవత్సర కోర్సుల్లో చేరాలని వి ద్యా ర్థు ల ను ప్రోత్సహించారు. అలాగే చదువు మానేసిన ( డ్రాప్ అవుట్ ) విద్యార్థులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళాశాలలో చేరిన విద్యార్థులకు అదనపు ఫీజులు లేవని, కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ సౌకర్యాలు, ఉపకార వేతనాలు, సైన్స్ ల్యాబ్, అనేక సౌకర్యాలతో గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మీకు అందుబాటులో ఉన్నాయని వివరించారు. నెట్, సెట్, పిహెచ్డి వంటి ఉన్నత అర్హతలు కలిగిన అనుభవజ్ఞులైన అధ్యాపకులు బోధన అందిస్తారని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్.ఎం.ప్రభాకర్, తో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు.



# రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన సర్పంచ్



**గంగాధర ఏప్రిల్ 01:(ప్రజా జ్యోతి)**

గంగాధర మండలం రంగారావుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఈజీఎస్ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం సర్పంచ్ దాసరి శంకరయ్య ప్రారంభించారు. గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యానికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ద్యావ బహదూర్ రెడ్డి, కార్యదర్శి మౌనిక, పంచాయతీ పాలకవర్గ సభ్యులు బండ అంజయ్య, బోనాల లావణ్య, న్యాతరి లింగయ్య, గాలి లక్ష్మీదేవి, గాలి వర్షిత, జక్కుల ప్రశాంత్, దుమాల అరుణ కాంగ్రెస్ నాయకులు కమలాకర్, రామ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, లక్ష్మారెడ్డి మొండయ్య స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నారాయణపూర్‌లో కుట్టుమిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం

**సుల్తానాబాద్ ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి)**



సుల్తానాబాద్ మండలం నారాయణపూర్ గ్రామంలో గ్రామ స్వరాజ్య సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ సతీష్ బుధవారం ప్రారంభించారు. గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు ఆత్మనిర్భరంగా మారేందుకు ఇలాంటి శిక్షణలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. కుట్టుమిషన్ శిక్షణ ద్వారా మహిళలు స్వయం ఉపాధిని ఏర్పరచుకుని కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్రవెల్లి రామారావు వార్డు సభ్యులు సభ్యులు కల్లెపెల్లి దేవేందర్ మండల సదానందం గర్వంద రజిత సతీష్ బాల్సని సుజాత రమేష్ గాజుల శ్రీకాంత్ బాల్సాని రజిత రమేష్ రేచవేని శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి, మంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ ధనలక్ష్మి, మండల ట్రైనర్ బండారి మమతతో పాటు మారేడుగుండ సది గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 15 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

**సుల్తానాబాద్ ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి) :**

సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి మరో అడుగు పడింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు ఆదేశాల మేరకు ఎన్ఆర్ఈజీఎస్ పథకం నిధులతో రూ.15 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు బుధవారం ప్రారంభమయ్యాయి.గ్రామంలోని గీకూరు శకుంతల ఇంటి నుంచి బిజిలి మల్లేశం ఇంటివరకు ఈ సీసీ రోడ్డు నిర్మాణాన్ని చేపడుతున్నారు. ఏళ్లుగా రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న స్థానికులు పనులు ప్రారంభమవ్వడంతో ఆనందం వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే కు వారు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్థానిక నాయకులు పేర్కొన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ వీరగోని రమేష్ గౌడ్, ఉపసర్పంచ్ నవీన్, వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు పలువురు పాల్గొన్నారు.



# టి డబ్ల్యూ జె ఎఫ్ కమిటీని సన్మానించిన రాష్ట్ర మున్నూరు కాపు అధ్యక్షులు కొండ దేవయ్య

**వేములవాడ, ఏప్రిల్,1:ప్రజాజ్యోతి**

వేములవాడ పట్టణంలోని మున్నూరు కాపుసత్రంలో బుధవారం రోజున టి డబ్ల్యూ జె ఎఫ్ విలేకరుల సంఘం సమా వేశం ఏర్పాటు చేసుకొని రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య కో కన్వీనర్ కుతాడి బాపూరావు హైదరాబాద్ కన్వీనర్ రవి కు మార్ జిల్లా అధ్యక్షులు పెరిక రవి ఆధ్వర్యంలో అధ్యక్షులు గా బొప్ప బిక్షపతి ప్రధాన కార్యదర్శిగా గొల్లపల్లి వేణు ఉపాధ్యక్షులుగా కవ్వాల సురేందర్ అవధూత శ్రీధర్ కోశాధికారిగా ఎండి సాహిద్ పాషా సంయుక్త కార్యదర్శిలు గా చింతల శ్రీనివాస్ మోటాం సంజీవ్ కార్యవర్గ సభ్యులుగా నరకట్ల మధు కొమురవెల్లి మునిష్ బొడ్ల భరత్ బాబు చక్రధర్ దేవేందర్ రాజు గొర్రె నరేష్ లకు మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య ఘనంగా సన్మానిం చారు మీరు ప్రతి నెల సత్రంలో సమావేశం ఏర్పాటు చేసుకోవచ్చు ప్రజలకు మీరు సమాజం గురించి తెలియజేయు వారు మీ వల్ల సమాజం మేలు జరుగు తుంది మీరు సమాజంలో జరుగు అన్ని విషయాలను అక్షరాలుగా రాసి ప్రజలకు తెలియజేసి వివరించువారు మిమ్మల్ని గౌరవించడం సన్మానం చేయడం నా అదృష్టం అన్నారు మున్నూరు కాపు సత్రం లో ప్రజలకు ఉచిత అంబు లెన్స్ సౌకర్యము ఉంది అని తెలియ జేయండ పెట్టాను అవసరం ఉన్నావారు ఉపయోగించు కోనండి ప్రజల యొక్క సేవ చేయడం నా అదృష్టంగా భావిస్తాను అని అన్నారు మీ సంఘం పి డ బ్ల్యూ జేఎఫ్ వల్ల మంచి సమాచారం తెలిసి మెరు గైన సమాజం కొరకు కృషి చేయాలని అన్నారు ఎన్నికైన టి డబ్ల్యు జె ఎఫ్ నూతన కమిటీ అందరికీ శుభాకాంక్షలు తెలియ చేయు చున్నాను



# సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన

**-కాంగ్రెస్ మండలాధ్యక్షుడు హమీద్, సర్పంచ్ మల్లు గారి పద్మ**

**గంభీరావుపేట ఏప్రిల్ 1(ప్రజా జ్యోతి):**



గంభీరావుపేట మండలంలోని వివిధ, కారణాలతోని ఆసుపత్రిలో చికిత్స పొంది వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి కొరకు అర్జీ చేసుకోగా బుధవారం రోజున కాంగ్రెస్ మండలాధ్యక్షుడు హమీద్, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ నరస గౌడ్, సీఎం సహాయనిది నుండి 79 మంది లబ్ధిదారులకు మంజూరైన చెక్కులు,3 కోట్ల 16 లక్షల రూపాయల చెక్కులను గంభీరావుపేట మండల కేంద్రంలో గల షాది ఖానా లో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అక్కపల్లి బాలయ్య, వార్డు సభ్యులు నరేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోట లింగం, ఎడబోయిన ప్రభాకర్, ,బంగ్లా రాజు గౌడ్, సోషల్ మీడియా వారియర్ గౌరీ శంకర్, లక్కం నాంపల్లి, మాడుగుల మల్లయ్య, గుడికాడి కుమార్, దేశెట్టి రాజశేఖర్, నిశాంత్, తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ విగ్రహ స్థాపనకు భూమిపూజ..



కొనరావుపేట,ఏప్రిల్.01(ప్రజా జ్యోతి)

కొనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో ఛత్రపతి శివాజీ విగ్రహ స్థాపనకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శివాజీ మహారాజ్ సేవలను స్మరించుకుంటూ ఆయన దేశభక్తి ,ధైర్యసాహసాలను కొనియాడారు.భూమి పూజ అనంతరం విగ్రహ నిర్మాణ పనులను త్వరగతిన పూర్తి చేస్తామని తెలుపుతూ శివాజీ మహారాజ్ నినాదాలతో కార్యక్రమాన్ని ఉత్సాహంగా కొనసాగించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సింగం శ్రీహరి, ఉప సర్పంచ్ లంబరాజు, ఈర్ల పరశురాములు,ఎగ్గె మహేందర్,గుండా శ్రీకాంత్, శ్రీనివాస్ ,సాయి ,ప్రసాద్, గోవర్ధన్,మధు,వేణు,గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప పట్నాలలో పాలుగోన్నా జిల్లా బీజేపీ అధ్యక్షులు గోపి



వేములవాడ,ఏప్రిల్,1:ప్రజాజ్యోతి

శాతరాజుపల్లి బీరప్ప పట్నాలలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు గోపి పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొల్ల కురుమ కులస్తుల ఆధ్వర్యంలో ఐదు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే బీరప్ప పట్నాలు అద్భుతంగా నిర్వహిస్తున్న కులస్తులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు వారి కుల దైవం ఆశీర్వాదంతో పాడిపంటలు వర్షాలు సకాలంలో కురిసేలా దీవించి అందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకున్నామని అన్నారు వారి వెంట కురుమ సంఘం సభ్యులు మేకల చిన్నయ, శ్రీనివాస్ రఘుపతి, గుడిసె మనోజ్, వినోద్ మహేందర్, బిజెపి నాయకులు పిన్నింటి హనుమాన్లు మహంకాళి శ్రీను రేగుల రాజకుమార్ జవ్వాజి రాజశేఖర్ బిల్లా కృష్ణ యశ్వంత్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న పేటలో ఉపాధి హామీ పనుల ప్రారంభం

ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 1( ప్రజా జ్యోతి )

ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామం లో బుధవారం రోజు ఉపాధి హామీ పథకం 2026 నుండి 2002 ఆర్థిక సంవత్సరం వరకు కొత్త పనులను ప్రారంభించారు. ఇందులో సర్పంచి కల్లూరు బాపురెడ్డి ఉప సర్పంచ్ యాదగిరి మరియు పాలకవర్గమున ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ కొలమూరు రామస్వామి గ్రామ ప్రజలు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



## ఏప్రిల్ ఫూల్ కాదు.. మహనీయుల మాసం..

### ఎమ్మార్పీఎస్ యూత్ అధ్యక్షుడు దీకొండ కుమార్ స్వామి

చొప్పదండి, ఏప్రిల్ 1( ప్రజాజ్యోతి):

నవభారత నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లు "మన చరిత్ర మనం రాసుకునేంతవరకు ఎవరో రాసిన తప్పుడు చరిత్రనే నిజమని నమ్మాల్సి వస్తుంది" అని జిల్లా ఎమ్మార్పీఎస్ యువజన విభాగం అధ్యక్షుడు దీకొండ కుమారస్వామి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏప్రిల్ నెలను ఒక పవిత్ర మాసంగా భావించాలి. కారణం ఈ నెలలో ప్రపంచ దేశాలన్నీ అనుసరిస్తున్న మహనీయులలో ఒకరైన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14. అంబేద్కర్ స్వయానా గురువుగా ప్రకటించుకున్న స్త్రీ జనోద్ధారణ కార్యసాధక ఆద్యుడు మహాత్మా జ్యోతిబాపూలే జయంతి కూడా ఈ నెల 11 కావడం మరో ప్రత్యేకం. దేశంలో బహుజనుల పాటు బ్రాహ్మణ స్త్రీలు కూడా అక్షరం వైపు చూడడానికి ప్రధాన కారణం మహాత్మ జ్యోతిబాపూలే, వారి సతీమణి సావిత్రిబాయి పూలే. సత్యశోధక సమాజ్ కు స్థాపించి సత్యాన్ని సోదించాలని చెబుతూ వంాఢ నవంృకాల నిర్మూలన తోపాటు స్త్రీ విద్య, స్త్రీ స్వేచ్ఛ కోసం వారు చేసిన సేవ దేశం యొక్క స్థితిగతులను మార్చాయని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. దేశ స్థితిగతులను మార్చగలిగే ఒక వ్యక్తిని అందించిన "మాత రమాబాయి, అంబేద్కర్" వివాహం జరిగినది ఏప్రిల్ 4. తన బిడ్డలకు కనీస వసతులుకల్పించుకోలేని పరిస్థితిలో ఉండి చనిపోతుంటే ఈ దేశ బిడ్డలే తన కన్న బిడ్డలనే నమ్మిన దంపతులు ఈ దేశానికి ఆదర్శ దంపతులు.భారతదేశ ఉప ప్రధానిగా ఎన్నో చట్టాల ద్వారా అణగారిన వర్గాల వారి కోసం కృషి చేసిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఏప్రిల్ 5. శతాబ్దాల క్రితమే భారతదేశ జీవన మార్గమైనది "గౌతమ బుద్ధుని బౌద్ధ ధర్మం". ఆ ధర్మాన్ని కాపాడడంలో సాటిలేని కృషి చేసిన రారాజు సామ్రాట్ అశోకుడి జయంతి ఏప్రిల్ 7. దేశంలో స్త్రీలకు సమాన హక్కులు ఉండాలని అంబేద్కర్ "హిందూ కోడ్ బిల్లు" సమర్పించిన తేదీ ఏప్రిల్ 11. రౌండ్ టేబుల్ సమావేశాల ద్వారా ఓటు హక్కును పొంది, అనుబంధంగా రిజర్వ్ స్థానాల కోసం పోరాటంలో భాగంగా ఎర్రవాడ జైలులో నాలుగోసారి గాంధీతో చర్చల్లో పాల్గొన్నది ఏప్రిల్ 23. షెడ్యూల్ క్యాస్ట్ ఫెడరేషన్ అభ్యర్థిగా "రాజ్యాధికారమే మాస్టర్ కీ"అని ప్రయోగాత్మకంగా చూయిస్తూ అంబేద్కర్ పార్లమెంటు ఎన్నికైన తేదీ ఏప్రిల్ 24. ఇలా దేశాన్ని చైతన్య పథంలో నడిపించడానికి కీలకమైన ఎన్నో సంఘటనలు జరిగిన, చరిత్ర కలిగిన మాసం ఏప్రిల్. ఏప్రిల్ అందరికీ పవిత్ర మాసమేనని ఆయన ఆ ప్రకటనలో వివరించారు.



## అంగన్వాడీ కేంద్రంలో బాలమృతం పంపిణీ

### చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం

ధర్మారం,ఏప్రిల్ 1(ప్రజా జ్యోతి న్యూస్):

మండలంలోని ఖిలావనపర్తి గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల ఆరోగ్యాభివృద్ధి మరియు విద్యా ప్రోత్సాహానికి సంబంధించిన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మోతె కనకయ్య చిన్నారులకు బాలమృతం పంపిణీ చేసి,వారి పోషకాహారంపై అవగా హన కల్పించారు.అలాగే చిన్నపిల్లలకి సంప్రదాయబద్ధంగా అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించగా, విద్యా రంభానికి ప్రతీకగా అక్షరాభ్యాసం చేయించారు.చిన్నారుల భవిష్యత్తు బాగుండాలనే ఆకాంక్షతో తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మోతె కావ్య,వార్డు సభ్యురాలు పాలగాని వనిత, గ్రామ సెక్రటరీ మారుతి, అంగన్వాడీ టీచర్లు లత,ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం స్వరూప,సిఏలు తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద ఆడబిడ్డ వివాహానికి 10000 వేల రూపాయల టేక్ మంచాలను అందజేసిన బెంద్రం.తిరుపతిరెడ్డి

ఇల్లంతకుంట ఏప్రిల్ 1(ప్రజా జ్యోతి)

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పెద్దలింగపూర్ గ్రామంలో పేద కుటుంబ పయ్యావుల.మల్లేశం - రజిత కుతూరు మానస - ప్రశాంత్ వివాహానికి టేక్ మంచాలు 10000 పది వేల రూపాయల వస్తువులను బీటీఆర్ ఫౌండేషన్ ద్వారా సహాయం అందజేసిన బెంద్రం.తిరుపతిరెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాట్లాడుతూ.. ఇల్లంతకుంట మండలంలోని పేద కుటుంబలా కుమార్తెల వివాహలకి ఎల్లపుడు కళ్యాణ కానుకలు, సహాయాలు అందిస్తానేవుంటామన్నారు. గ్రామాలలో యువకులు , సేవా ప్రతినిధులు సమాచారమా ఒదించలన్నారు. ఈ సహాయ సేవా పుణ్య శుభ కార్యక్రమంలో పాల్గొన్న ఫౌండేషన్ సేవా ప్రతినిధులు నాయకులు పయ్యావుల.నవీన్ కేతిరెడ్డి. నవీన్ రెడ్డి పలుమారి.రవి బనసాని. సాయిగజ్జల.శ్రీనివాస్ ఎద్దు.నాగరాజ్ కీర్తీ.రాజు ఎద్దు.మదు ఇళ్ళంతకుంట.సిద్దు పయ్యావుల.వేణు ఎద్దు.శ్రీనివాస్ కుమ్మరవేని.మహేందర్ ఎద్దు.వేణు సంకటి.రమేష్ ఎద్దు.నాగరాజ్ కొమ్ముల.నరేష్ , రాజేష్ మోహన్ తదితరులు నూతన వధువును ఆశీర్వదించినారు.



## శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ పున ప్రతిష్ట కళ్యాణ మహోత్సవం

ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి)

ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో ఏప్రిల్ 18,19,20 తేదీలలో శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ట మరియు కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్టు. ఆలయ కమిటీ అర్చకులు నరసింహాచార్యులు తెలిపారు, బొప్పాపూర్ గ్రామ శివారులో అతి పురాతనమైన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం నిర్మాణ చేశారు. దానికి దాతలు సహకారంతో నిర్వహించడంతో నిర్మాణం పూర్తయిందని ఆలయ కమిటీ సభ్యులు



# ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**– కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 1( ప్రజాజ్యోతి )**

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వావిలాలపల్లి ప్రాంతంలో ఉన్న జాన్సన్ గ్లోబల్ హై స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్విజేసీ విద్యాసంస్థల చైర్మన్ ఊట్కూరి మహిపాల్ రెడ్డి హాజరయ్యారు.వేదికపై సరస్వతి మాత చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన స్వాగత నృత్యాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రదర్శనలు తల్లిదండ్రులను మెప్పించగా, వారు సెల్‌ఫోన్లలో ఆ క్షణాలను చిత్రీకరించారు.






ఈ సందర్భంగా విద్యార్థులకు మెమెంటోలు అందజేసి, గ్రాడ్యుయేషన్ పట్టాలు ప్రదానం చేశారు. చిన్నారులు బాల్యదశ విద్యాభ్యాసాన్ని పూర్తి చేసుకొని ప్రాథమిక విద్యలోకి అడుగుపెడుతున్న సందర్భంగా అతిథులు శుభాకాంక్షలు తెలిపారు.పాఠశాల డైరెక్టర్ సింహాచలం హరికృష్ణ మాట్లాడుతూ, పిల్లల విద్యా భ్యాసం గుర్తుండి పోయేలా గ్రాడ్యుయేషన్ వేడుకలు నిర్వహించడం ఆనంద దాయకమన్నారు. విద్యా ర్థుల భవిష్యత్తు ఉన్నతంగా ఉండాలని ఆకాంక్షించారు. నాణ్యమైన విద్య అందిస్తున్న చైర్మన్ మహిపాల్ రెడ్డికి, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలపై నమ్మకం ఉంచిన తల్లిదండ్రులకు కూడా ధన్యవాదాలు తెలియజేశారు.విద్యతో పాటు అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించేలా సంస్థ కృషి చేస్తుందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వంగల సంతోష్ రెడ్డి, కాంతాల రాంరెడ్డి, మేడ వెంకట వరప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పారాక్వాట్‌పై కఠిన నిషేధం.. అసెంబ్లీలో లేవనెత్తిన సమస్యకు తక్షణ పరిష్కారం

**ప్రభుత్వ చీఫ్ విప్ చింతకుంట విజయ రమణారావు ప్రస్తావనతో ప్రభుత్వం కీలక నిర్ణయం**

**సుల్తానాబాద్, ఏప్రిల్ 1:( ప్రజా జ్యోతి)**

రాష్ట్రంలో పెరుగుతున్న ఆత్మహత్యల నేపథ్యంలో ప్రమాదకర గడ్డి మందు పారాక్వాట్ తెలంగాణ ప్రభుత్వం అత్యవసర నిర్ణయం తీసుకుంది. పారాక్వాట్ మరియు దాని ఫార్ములేషన్ల అమ్మకం, నిల్వ, పంపిణీ, తయారీ, వినియోగాన్ని రాష్ట్రవ్యాప్తంగా 60 రోజులపాటు పూర్తిగా నిషేధిస్తూ ప్రభుత్వం తక్షణ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రజల ప్రాణరక్షణను దృష్టిలో పెట్టుకుని తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

ఇటీవల జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో పెద్దపల్లి ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ చింతకుంట విజయ రమణారావు ఈ సమస్యను సభ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్న చిన్న కారణాలకే పారాక్వాట్ గడ్డి మందు తాగి ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు రోజురోజుకు పెరుగుతున్నాయని, ఇది కుటుంబాలనే కాకుండా సమాజాన్ని కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తోందని ఆయన పేర్కొన్నారు.

పారాక్వాట్ లాంటి అత్యంత విషపూరిత రసాయనం సులభంగా అందుబాటులో ఉండడం వల్లనే ఈ దుర్ఘటనలు చోటుచేసుకుంటున్నాయని, దీనిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. గడ్డి మందుల విక్రయంపై నియంత్రణలు కఠినంగా అమలు చేయాలని, ముఖ్యంగా పారాక్వాట్‌పై తక్షణ నిషేధం విధించాలని ఆయన అసెంబ్లీలో విజ్ఞప్తి చేశారు.



ఈ ప్రస్తావనకు ప్రభుత్వం వెంటనే స్పందించడం గమనార్హం. సంబంధిత శాఖలతో అత్యవసరంగా చర్చలు జరిపిన అనంతరం, పారాక్వాట్ వినియోగాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తూ 60 రోజుల నిషేధాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు విడుదల చేసిన జీవోలో రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడైనా పారాక్వాట్ అమ్మకం, నిల్వ, పంపిణీ, తయారీ, వినియోగం జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.

ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, నిషేధాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన శిక్షలు విధించనున్నారు. వ్యవసాయ శాఖ, పోలీసు శాఖ, రెవెన్యూ శాఖలు సమన్వయంతో తనిఖీలు నిర్వహించి, అక్రమ నిల్వలు లేదా అమ్మకాలపై వెంటనే చర్యలు తీసుకోనున్నారు. దుకాణాల తనిఖీలు, గిడ్డంగుల పరిశీలనలు, రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచనలు ఇచ్చారు.

అదే విధంగా, రైతులకు ప్రత్యామ్నాయ గడ్డి మందుల వినియోగంపై మార్గదర్శకాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రమాదకర రసాయనాల వాడకంపై అవగాహన పెంచడం ద్వారా ఇలాంటి ఘటనలను తగ్గించాలనే లక్ష్యంతో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నారు.

ఇక అసెంబ్లీలో సమస్యను సమర్థంగా ప్రస్తావించి, ప్రభుత్వం స్పందించేలా చేసిన చింతకుంట విజయ రమణారావుకు ప్రజాప్రతినిధులు, రైతు సంఘాలు, సామాజిక సంస్థలు విస్తృతంగా అభినందనలు తెలియజేస్తున్నాయి. ప్రాణాలను కాపాడే దిశగా తీసుకున్న ఈ చర్య ప్రశంసనీయమని పేర్కొంటున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం తాత్కాలికమైనదైనా, పరిస్థితులను సమీక్షించిన అనంతరం శాశ్వత నిషేధంపై కూడా నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. పారాక్వాట్ వంటి ప్రమాదకర రసాయనాల నియంత్రణలో ఇది కీలక మలుపుగా భావిస్తున్నారు.

## అంగన్వాడి కేంద్రంలో వాటర్ వాటర్ ప్యూరిఫైర్ ను ప్రారంభించిన జిల్లా సంక్షేమ అధికారి

**- కార్యక్రమానికి హాజరైన సర్పంచ్ వేముల భాస్కర్, ఉప సర్పంచ్ తూము రాజు కుమార్.**

**గంగాధర ఏప్రిల్ 01:(ప్రజా జ్యోతి)**

గంగాధర మండలం మధుర నగర్ గ్రామంలోని పత్తి కుంటపల్లి అంగన్ వాడి కేంద్రంలో వాటర్ ప్యూరి ఫైర్ ను బుధవారం జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి ప్రారంభించారు. మండలంలో మొత్తం 28 అంగన్వాడి కేంద్రాలకు వాటర్ ప్యూరిఫైర్ లు మంజూరు అయినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ నర్సింగా రాణి, సర్పంచ్ వేముల భాస్కర్, ఉప సర్పంచ్ తూము రాజు కుమార్, అంగన్వాడి టీచర్ లక్ష్మి, పిల్లల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ నాయకుడి అంతిమ యాత్రలో పాల్గొన్న మాజీఎంపిపి రమణారెడ్డి

**ఇల్లంతకుంట ఏప్రిల్ 1(ప్రజా జ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం వెంకట్రావుపల్లె గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కుమ్మరవేణి నర్సయ్య అనారోగ్య కారణాలతో మరణించగ బుధవారం రోజు వారి పార్థివ దేహానికి నివాళి అర్పించి వారికుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశి పాడేమోసినా మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు వెంకటరమణ రెడ్డి వారితోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరిన కోనరావుపేట బీజేపీ నాయకుడు

**కోనరావుపేట,ఏప్రిల్.01(ప్రజా జ్యోతి)**

కొనరావుపేట మండలానికి చెందిన బీజేపీ సీనియర్ యువ నాయకుడు గుండ శ్రీకాంత్ గౌడ్, హైదరాబాద్ లోని ౼ న్యూస్ ఆఫీసులో తీన్మార్ మల్లన్న,ను మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం తెలంగాణ రాజ్యాధికార పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా గుండ శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ, బీసీ ల ఐక్యత, ప్రజల సమస్యల పరిష్కారం కోసం మరియు సామాజిక న్యాయ సాధన కోసమే,ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో బీసీ ప్రజల సమస్య సాధనకై అహర్నిశలు కష్టపడుతూ,పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.



## కార్మిక హక్కుల కోసం ముస్తాబాద్‌లో బ్లాక్ డే నిర్వహణ



**ముస్తాబాద్, ఏప్రిల్ 1( ప్రజా జ్యోతి ):**

ముస్తాబాద్ మండల కేంద్రంలో ఏప్రిల్ 1 సందర్భంగా బ్లాక్ డేను ఘనంగా నిర్వహించారు. సిడబ్ల్యూఎఫ్ఐ , సి ఐ టి యు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు గీస బిక్షపతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తీవ్రంగా విమర్శించారు. కార్మికులకు నష్టం కలిగించే జీవోలను సవరించాలని, ముఖ్యంగా 12వ జీవోలో మార్పులు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే, 44 కార్మిక చట్టాలను 4 కోడ్లుగా విభజించడం కార్మికులకు అన్యాయం చేస్తోందని పేర్కొన్నారు.ఈ విధానాలకు నిరసనగా బ్లాక్ డే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 13న జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించి, అనంతరం సి ఐ టి యు పిలుపు మేరకు “చలో హైదరాబాద్” కార్యక్రమానికి తరలి వెళ్లనున్నట్లు తెలిపారు.వెల్ఫేర్ బోర్డు నిధులను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించడం వల్ల కార్మికుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవస్థను రద్దు చేసి, కార్మికుల హక్కులను రక్షించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి, లేబర్ కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు.అలాగే, ఆరోగ్య రక్షణ పేరుతో జరుగుతున్న రక్త పరీక్షల విషయంలో కార్మికులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వెల్ఫేర్ బోర్డు నిధులు వృథా కాకుండా కాపాడుకోవడం అందరి బాధ్యత అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పిట్ల ప్రవీణ్, సులూరు సత్తయ్య, చినుగురు దేవయ్య, చినుగురు అంజయ్య, సంజీవ్, నరేష్, రాజేందర్, శంకర్, లోకం సత్తయ్య తదితరులు పాల్గొన్నారు. వివిధ రంగాలకు చెందిన కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జర్నలిస్టులు ఐక్యంగా హక్కు లను సాధించుకోవాలి

-టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య.

వేములవాడ,ఏప్రిల్,01:(ప్రజాజ్యోతి.



జర్నలిస్టులు తమ హక్కు లను సాధించుకునేందుకు ఐక్యంగా పోరాటాలు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వ్యవ స్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య అన్నారు. బుధవారం సిరిసిల్ల జిల్లా వేములవాడలోని మున్నూరుకాపు భవన్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ వేములవాడ నియోజకవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా జర్నలిస్టులకు కనీసం అక్రెడిటేషన్లు, హెల్త్ కార్డులు ఇవ్వకపోవడం విచారకరమని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో విరోచిత పాత్ర పోషించిన జర్నలిస్టులను గత ప్రభుత్వం విస్మరించిందని, ఈ ప్రభుత్వం కూడా రెండేళ్లుగా సమస్యలు పరిష్కరించకుండా తీవ్ర వివక్ష చూపుతుందని అన్నారు. పాలకుల నిర్లక్ష్య వైఖరి పట్ల రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని అన్నారు. గత ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా జర్నలిస్టులను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇండ్లు ఇండ్లస్థలాలు, హెల్త్ కార్డులు, పెన్షన్ వంటి డిమాండ్ల సాధనకై జర్నలిస్టులు పోరాటం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. ఫెడరేషన్ రాష్ట్ర కో-కన్వీనర్ కుడితాడు బాపురావు మాట్లాడుతూ, జర్నలిస్టుల హక్కులు, సమస్యలపై పోరాడే ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు. జిల్లాలో ఫెడరేషన్ ను బలోపేతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు పెరుక రవి అధ్యక్షత వహించగా, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్, వేములవాడ కన్వీనర్ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ కమిటీ ఎన్నికతెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వేములవాడ నియోజకవర్గం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్ష పదవికి కొప్పుల ప్రసాద్, బొప్పు బిక్షపతి పోటీ పడగా జరిగిన రహస్య బ్యాలెట్ ఓటింగ్ లో అధ్యక్షునిగా బొప్పు బిక్షపతి (ప్రజా జ్యోతి) గెలుపొందారు. కార్యదర్శిగా గొల్లపల్లి వేణు (ఇంద్రప్రభ), ఉపాధ్యక్షులుగా కవ్వాల సురేందర్, అవధూత శ్రీధర్ కోశాధికారిగా సాహెద్ పాషా, జాయింట్ సెక్రెటరీలుగా ఏం సంజీవ్, చింతల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా నడిగట్ల మధు, చక్రహరి దేవేందర్ రాజ, నడికట్ల బిక్షపతి, బోడ్ల భరత్ బాబు, కొమురవెల్లి మునిష్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య ఫెడరేషన్ రాష్ట్ర నాయకులను, ఎన్నికైన వేములవాడ కమిటీ నాయకులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

## మద్యం మత్తులో వ్యక్తి వీరంగం

**చొప్పదండి, ఏప్రిల్ 1( ప్రజా జ్యోతి):**

మద్యం మత్తులో ఓ మందు బాబు బుధవారం మధ్యాహ్నం వీరంగం సృష్టించాడు. స్థానిక వైన్స్ ఎదుట నడిరోడ్డుపై పడక వేసి వాహనాల రాకపోకలకు అంతరాయం కల్పించాడు. దీంతో వైన్స్ సిబ్బంది కల్పించుకొని మందు బాబుకి నచ్చజెప్పి పంపించి వేశారు.కాగా ఇక్కడి నుండి వేరే చోటికి వైన్స్ ను తరలించాలని, మందు బాబుల వల్ల ఇబ్బందులకు గురవుతున్నామని స్థానికులు అంటున్నారు. సంబంధిత అధికారులకు ఎన్ని వినతి పత్రాలు సమర్పించిన ఫలితం శూన్యం అని వాపోయారు. ఇప్పటికైనా వైన్స్ తరలించాలని డిమాండ్ చేస్తున్నారు.




# నిరుపేదల సొంతింటి కలలను నిజం చేస్తాం..

**-అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం.**

**- చొప్పదండి నియోజకవర్గం లో 3500 ఇండ్లను మంజూరు చేసాం.**

**- రానున్న రోజుల్లో మరిన్ని ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయడానికి కృషి చేస్తున్నాం.**

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**గంగాధర ఏప్రిల్ 01:(ప్రజా జ్యోతి)**

చొప్పదండి నియోజకవర్గం లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర మండలం కురిక్యాల గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు అర్కుటి భూధమ్మ,ఆదుర్తి కళ్యాణి ఎల్లయ్య, ఆదుర్తి కళ కిషన్,కసుకుంట్ల మైహిత రాజశేఖర్ గృహప్రవేశం కార్యక్రమానికి బుధవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు అర్కుటి భూధమ్మ,ఆదుర్తి కళ్యాణి ఎల్లయ్య, ఆదుర్తి కళ కిషన్,కసుకుంట్ల మైహిత రాజశేఖర్ లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ ...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో చొప్పదండి నియోజకవర్గం లో రెండేళ్లలోనే అర్హులైన లబ్ధిదారులకు 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. కురిక్యాల గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని 208 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే 94 మంది లబ్ధిదారులు సొంత ఇంటిని నిర్మించుకొని గృహప్రవేశం చేసినట్లు తెలిపారు.రానున్న రోజుల్లో మరింత మందికి ఇందిరమ్మ ఇండ్లను అందజేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం లో నిరుపేదల సొంతింటి కలను నిజం చేస్తామని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో నిరుపేదల కోసం ఒక్కటంటే ఒక్కటి కూడా కట్టించలేదని గుర్తు చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో నాటి కెసిఆర్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఇండ్లు రాని నిరుపేదలు ఆందోళన చెందవద్దని, రానున్న రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అంబటి రజిత, ఎంపీడీవో రాము, సర్పంచ్ కదారి రేణుకా, మాజీ సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షు పురుమల్ల మనోహర్, సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు ముద్దం నగేష్, రేండ్ల శ్రీనివాస్, రామిడి రాజిరెడ్డి, బీర్ల ఆనందం,చిందం ఆంజనేయులు,మేర్గ కొండయ్య, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి,మ్యాక వినోద్,అర్కుటి లింగయ్య ,రాగుల సుధాకర్, మేర్గ శ్రీనివాస్, మంత్రి మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభల సన్నాహక సమావేశం..

**ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికపై అధికారులకు మార్గదర్శనం**

**సుల్తానాబాద్, ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి)**

సుల్తానాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మధ్యాహ్నం ఎంపీడీవో అధ్యక్షతన 'ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. గురువారం (ఏప్రిల్ 2) మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో నిర్వహించనున్న గ్రామ సభల ఏర్పాట్లు, ప్రాముఖ్యత, జనగణన (సెన్సస్) సర్వే నిర్వహణపై అధికారులు విస్తృతంగా చర్చించారు.

గ్రామ సభలు ప్రజలతో ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తాయని పేర్కొన్న అధికారులు, గత రెండున్నర సంవత్సరాలుగా అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. గ్రామాల్లో ఉన్న మౌలిక అవసరాలు, సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం గ్రామ సభల ప్రధాన ఉద్దేశమని వెల్లడించారు.

అలాగే జనగణన సర్వే నిర్వహణలో ఖచ్చితత్వం, పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. గ్రామ సభల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బషీరుద్దీన్, మండల విద్యాధికారి రాజయ్యతో పాటు వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**గంభీరావుపేట ఏప్రిల్ 1(ప్రజా జ్యోతి):**

గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మొగులాల దేవరాజ్ గౌడ్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ మృతుని కుటుంబ సభ్యులను బుధవారం రోజున పరామర్శించారు. ఈ సందర్భంగా మొగులాల దేవరాజ్ గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు



లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సీనియర్ కార్యకర్తను కోల్పోవడం పార్టీకి తీరని లోటు అని, గ్రామంలో పార్టీ కోసం కష్టపడుతున్న నాయకులకు ఏ కష్టం వచ్చినా ప్రభుత్వం మరియు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్, వార్డు సభ్యులు ఏగదండి స్వామి, నాయకులు అక్క పల్లి బాలయ్య, తిరుపతి గౌడ్, గోపగారి లక్ష్మీనారాయణ గౌడ్, ఎల్ల బాలకృష్ణ, బంగ్లారాజుగౌడ్, వేషాల వెంకటి, తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాభవన్ లో కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



**తిమ్మాపూర్ ఏప్రిల్ 1 ( ప్రజాజ్యోతి )**

రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలో కొనసాగుతున్న ప్రజా ప్రభుత్వం పేదల కోసమే పని చేస్తున్నదని మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.

బుధవారం ఎల్ఎండి కాలనీలోని ప్రజాభవన్ లో తిమ్మాపూర్ మండలానికి చెందిన 27 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను ఆయన పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ

కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలు పేద, మధ్య తరగతి వర్గాలకు కొండంత అండగా నిలుస్తున్నాయని అన్నారు. ఈ పథకాల ద్వారా లక్షా నూటపదహారు రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. అర్హులైన కుటుంబాలకు ఈ పథకాల ద్వారా ఆర్థిక సహాయాన్ని అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు.

పేద ఆడ పడచులు పెళ్లిళ్లకు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం పథకాలను అమలు చేస్తున్నదని ఆయన వివరించారు. ఈ పథకాలు పేదలకు ఎంతోలాభదాయకంగా ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల తాహసిల్దార్ కర్ర శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బండారి రమేష్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, మాజీ ఎంపీపీలు శ్రీగిరి రంగారావు,కుంట రాజేందర్ రెడ్డి, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, పొన్నాల సంపత్, గొట్టిముక్కల సంపత్ రెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, పాలు రాము,రమేష్,నరేందర్ రెడ్డి,చింతల తిరుపతి రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు రవీందర్ లక్ష్మారెడ్డి, రెవెన్యూ సిబ్బంది ఎం జ్యోతి,ఆర్.రమేష్ జీపీఓ రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ మున్సిపల్ లో చైర్మన్ పుల్కం రాజు అధ్యక్షతన బడ్జెట్ సమావేశం

**- హాజరైన జిల్లా కలెక్టర్ గారిమ అగ్రవాల్**




**వేములవాడ,ఏప్రిల్, 1:ప్రజాజ్యోతి**

పారిశుధ్య పనులు, నీటి సరఫరా పకడ్బందీగా చేయాలివేములవాడ మున్సిపల్ కౌన్సిల్ మెరుగైన సేవలు అందించాలిపన్నులు 100 శాతం వసూలు చేయించాలి వేములవాడ మున్సిపల్ పరిధిలో నిత్యం పారిశుధ్య పనులు, నీటి సరఫరా పనులు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ మున్సిపల్ బడ్జెట్ సమావేశాన్ని మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో బుధవారం నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై మాట్లాడారు. అందరి సహకారంతో ఇటీవల మున్సిపల్ ఎన్నికలు విజయవంతంగా పూర్తి చేశామని, నూతన సభ్యులకు అభినందనలు తెలియజేసారు. వేములవాడ మున్సిపల్ కౌన్సిల్ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.

బడ్జెట్ మీటింగ్ చాలా కీలకమని, రెవెన్యూ వ్యయంలో భాగంగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు, కరెంట్ బిల్లులు, రుణాల చెల్లింపు, పారిశుధ్య పనులకు చెల్లింపులు, ఇతర ఖర్చులు ఉంటాయని, తప్పనిసరిగా 10 శాతం గ్రీన్ బడ్జెట్ ఖర్చు చేయాలని స్పష్టం చేశారు. నర్సరీల నిర్వహణ, మొక్కల పెంపకం, సంరక్షణకు ఖర్చు చేయాలని సూచించారు. మున్సిపల్ మొత్తం బడ్జెట్ లో 1/3 శాతం విలీన గ్రామాలు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి వినియోగించాలని తెలిపారు. మున్సిపల్ కార్మికులందరికీ వెంటనే బీమా చేయించాలని కమిషనర్ ను ఆదేశించారు. మున్సిపల్ కు రావాల్సిన పన్నులు 100 శాతం వసూలు చేయడంతో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ముందుకు వెళ్తే 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు అవుతాయని వెల్లడించారు. మున్సిపల్ వార్డ్ సభ్యులు తమ పరిధిలో ఇంటి, నీటి పన్ను, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు వసూలు చేసేందుకు సహకరించాలని, అన్ని షాప్ లు లైసెన్స్ తీసుకునేలా చూడాలని సూచించారు. మున్సిపల్ నిధులతో నిర్మించిన భవనాలు అన్ని వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ప్రతి రోజు పారిశుధ్య పనులు పక్కాగా చేయించాలని, తడి, పొడి చెత్త వేరువేరుగా ఇచ్చేలా అవగాహన కల్పించాలని సూచించారు. తడి చెత్తను ఎరువుగా చేసి విక్రయించాలని, పొడి చెత్తను విక్రయిస్తే బల్దియాకు ఆదాయం వస్తుందని తెలిపారు. పార్క్ లు, వైకుంఠధామాలు, పబ్లిక్ టాయిలెట్ల నిర్వహణ పక్కాగా ఉండాలని స్పష్టం చేశారు. వేములవాడ గుడి చెరువు బండ్ పార్క్ ప్రారంభానికి సిద్ధం అవుతుందని, నిర్వహణ పక్కాగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. డీఆర్ సీసీ కేంద్రం పక్కాగా నిర్వహించాలని సూచించారు. నాంపల్లి గుట్టపై ఎయిర్ ఫోర్స్ యుద్ధ విమానం ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. తాగునీటి సమస్య రాకుండా వార్డు సభ్యులు, అధికారులు చూసుకోవాలని తెలిపారు. ఏమైనా మరమ్మత్తు ఉంటే చేయించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.

బడ్జెట్ సారాంశం: మున్సిపల్ స్వంత నిధుల నుండి అంచనా ఆదాయం ర్ూ . 17.68 కోట్లు గ్రాంట్ల నుండి వచ్చే అంచనా ఆదాయం రూ. 9.00 కోట్లుమొత్తం అంచనా ఆదాయం రూ. 26.68 కోట్లు

అంచనా వ్యయం గ్రాంట్లతో సహా రూ. 26.05 కోట్లుమిగులు అంచనా విలువ రూ. 0.60 కోట్లు సమావేశంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, తహసీల్దార్ జయంత్ కుమార్, కౌన్సిలర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీతంపేటలో విషాదం..



**ఇల్లందకుంట ఏప్రిల్ 1(ప్రజాజ్యోతి):**

ఇల్లందకుంట మండలం సీతంపేట గ్రామంలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న కరీంనగర్ టూ టౌన్ ఎస్సై చంద్రశేఖర్, ఆయన భార్య దివ్య దంపతుల కుటుంబ సభ్యులను బిఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి, జరిగిన ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇలాంటి విషాదకర సంఘటనలు సమాజాన్ని కలచివేస్తాయని పేర్కొంటూ, బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా పార్టీ తరఫున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తీవ్ర గాలికి నేలమట్టమైన. వరి మక్కజొన్న రైతులకు నష్టపరిహారం అందించాలి

**మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి .ప్రభుత్వాన్ని డిమాండ్.**



**కాల్వ శ్రీరాంపూర్ ఏప్రిల్ ఒకటి (ప్రజా జ్యోతి)**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంతో పాటు .పందిళ్ళ తదితర గ్రామాల్లో .తీవ్ర గాలికి నేలమట్టమైన .వరి. మొక్కజొన్న .పంటలను మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి బుధవారం రోజున పరిశీలించారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు 40 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈయన వెంట. వైస్ ఎంపీపీ జూకంటి శిరీష.సర్పంచ్ బూసి సదాశివరెడ్డి ...వెంట మాజీ సర్పంచులు జక్కే రవీందర్ గౌడ్ .ఆడెపు రాజు. టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో చలివేంద్రం ఏర్పాటు



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఏప్రిల్ 1 (ప్రజాజ్యోతి)**

వివిధ గ్రామాలు మండలాల నుంచి ప్రజలు జిల్లా రవాణాకార్యాలయంలో వివిధ పనుల నిమిత్తం వచ్చే వాహనదారులకు దాహం తీర్చడానికై త్రాగునీరు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ తెలిపారు. ఇట్టి కార్యక్రమాన్ని సహాయక మోటార్ వాహనముల తనిఖీ అధికారి పృథ్వీ రాజ్ వర్మ ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ కల్పన జూనియర్ అసిస్టెంట్ శ్రావణి ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐడీఓసీలో డీఎల్టీసీ సమావేశం

**అధికారులతో కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష**




**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఏప్రిల్ - 01)ప్రజాజ్యోతి )**

డిస్ట్రిక్ట్ లెవెల్ టెలికాం కమిటీ (డీఎల్టీసీ) సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిటల్ భారత్ నిధి( డీ బీ ఎన్), రికగ్నిషన్ ఆఫ్ ఫారెస్ట్ రైట్స్, టెలికాం టవర్లకు విద్యుత్ సరఫరా, భారత్ నెట్ ఇన్ఫ్రా, కాల్ బీ ఫోర్ యూ డీజీ మొబైల్ అప్లికేషన్ తదితర అంశాలపై సమీక్షించి, అధికారులకు పలు సూచనలు చేశారు.రహదారుల విస్తరణ, అభివృద్ధి పనులు చేపడుతున్న సందర్భంగా ఆయా శాఖల అధికారులు తప్పనిసరిగా టీ ఫైబర్, బీ ఎస్ ఎన్ ఎల్ అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్డీఓ గీత, టీ ఫైబర్, బీఎస్ ఎన్ఎల్ అధికారులు, మిషన్ భగీరథ, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గూడూరు గ్రామంలో భక్తిశ్రద్ధలతో మాల విరమణ కార్యక్రమం



**ముస్తాబాద్, ఏప్రిల్ 1( ప్రజా జ్యోతి ):**
గూడూరు గ్రామానికి చెందిన యువ నాయకుడు ఈరోజు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో నిండు పూజలు నిర్వహించి భక్తి భావంతో మాల విరమణ చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీర్వాదాలు పొందారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎదునూరి కిషన్, కాంగ్రెస్ పార్టీ మూడో వార్డు సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు చాకలి బాబు, టీఆర్ఎస్ యువ నాయకులు వంగూరు దిలీప్, భాను, ప్రశాంత్, హరీష్, గణేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ ప్రజలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ

**సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చేయాలి**

**ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు నిరంతరం నిఘా**

**ఎస్పీ మహేష్ గీతే**




**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 1( ప్రజా జ్యోతి )**
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ సూపర్డెంట్ మహేష్ బిగితే ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు ,అనంతరం పోలీసుల పనితీరుపై పర్యవేక్షణ చేశారు .పోలీసులు విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థను పక్క అమలు చేయాలని పోలీసుల ప్రజలతో మర్యాద సత్సంబంధాలను నెలకొల్పు కోవాలని అక్రమ ఇసుక రవాణా పై నిరంతర నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసి భద్రత ప్రతిష్ట చేయాలని, ప్రతి గ్రామంలో ప్రజల సహకారంతో సీసీ కెమెరాలు పర్యవేక్షణకు ఏర్పాటు కృషి చేయాలని పెండింగ్లో ఉన్న కేసులను సత్వర పరిష్కారం చేయాలని నేర నియంత్రణలో ప్రజల భాగస్వామ్యంతో ముందు పోవాలని పోలీసులకు దశా దిశా నిర్దేశం చేశారు. ఎస్సై రాహుల్ రెడ్డి పోలీసులు ఉన్నారు.

## రాముడి చుట్టూ ఎడ్లబండ్ల ప్రదక్షణ

**కోనరావుపేట,ఏప్రిల్ .01(ప్రజాజ్యోతి)**
వేములవాడ అనుబంధ దేవాలయం అయిన మామిడిపల్లి శ్రీ సీతారామస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారి చుట్టూ ఎడ్లబండ్ల ప్రదక్షిణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీసీతారామస్వామి కల్యాణ మండపంలో స్వామివారి ఉత్సవిగ్రహాలను పట్టువస్త్రాలతో అలంకరించి ఆశీనులు చేశారు. అనంతరం గ్రామంలోని ఎల్లబండ్లు, ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలను పచ్చని తోరణాలు, పూలతో అలంకరించి బండెనుక బండి పోటపోటీగా పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి చుట్టూ తింపుతూ రామనామస్మరణను మార్మోగించారు. పాడి పంట యందు సల్లాంగ చూడాలని స్వామివారిని వేడుకోగా యాజ్ఞచార్యులు మరిగంటి రామగోపాలచార్యులు, అర్చకులు రంగనాయకుల శ్రీనివాస్, తిరునహరి కృష్ణస్వామి, తిరునహరి లక్ష్మణ్‌లు వచ్చిన భక్తులకు ఆశీర్వచనం అందించ్చి, ప్రత్యేకంగా నువ్వులు, బెల్లం ప్రసాదంను అందజేశారు. ఇక్కడ సర్పంచ్ పన్నాల లక్ష్మారెడ్డి, ఉపసర్పంచ్ కాసర్ల పవిత్ర, వార్డు సభ్యులు, శ్రీరామంజనేయ దీక్షపరులు, పాల్గొన్నారు.

## వేములవాడ భీమేశ్వర ఆలయానికి పోటెత్తిన కానుకలు: 18 రోజుల్లో రూ. 93.52 లక్షల ఆదాయం





**వేములవాడ,ఏప్రిల్,1:ప్రజాజ్యోతి**
ఈవో రమాదేవి పర్యవేక్షణలో భీమన్న హుండీ లెక్కింపు: 60 గ్రాముల బంగారం, 2.9 కిలోల వెండి జమ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారి హుండీ ఆదాయాన్ని అధికారులు వెల్లడించారు. గత 18 రోజుల కాలానికి గాను భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించగా మొత్తం రూ. 93,52,748 నగదు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. నగదుతో పాటు 60 గ్రాముల 100 మిల్లీ గ్రాముల మిశ్రమ బంగారం, 2 కిలోల 900 గ్రాముల మిశ్రమ వెండి భక్తులు మొక్కుల రూపంలో చెల్లించుకున్నారు. ఆలయ ఈవో రమాదేవి, కరీంనగర్ ఏసీ ఆఫీస్ ప్రతినిధి రాజమౌళి పర్యవేక్షణలో ఈ లెక్కింపు కార్యక్రమం అత్యంత పారదర్శకంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారులు, సిబ్బంది, పోలీస్ శాఖ వారు మరియు శివరామకృష్ణ భజన మండలి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## నంది అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం



**జమ్మికుంట, ఏప్రిల్01 ( ప్రజాజ్యోతి ):**
కరీంనగర్ ఫిలిం భవన్‌లో నిర్వహించిన తెలుగు వెలుగు జాతీయ ఉగాది సాహితీ--సాంస్కృతిక ఉత్సవాల్లో భాగంగా తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో మార్చి 29న వివిధ రంగాల్లో సేవలందించిన వారికి నంది అవార్డులు ప్రదానం చేశారు. జమ్మికుంట ప్రాంతానికి చెందిన సామాజిక సేవకులు, ప్రజా ప్రతినిధులు ఈ అవార్డులు అందుకున్నారు. అవార్డు గ్రహీతల్లో ఏబూషి శ్రీనివాస్ (సామాజిక సేవ), టంగుటూరి రాజ్ కుమార్ (తెలంగాణ ఉద్యమకారుడు, ప్రజాసేవ), చిటికెన వేణు (విద్య, సేవా రంగం), గుడిమిల్ల బలరాం (విద్య, సేవా రంగం), శ్రీరామోజు మహేంద్ర చారి (సామాజిక సేవ), గూడూరి శ్రీనివాస్ రెడ్డి (ప్రజాసేవ), రాంపెల్లి జయప్రకాశ్ (సామాజిక సేవ), వీరికి ఉగాది మహానంది జాతీయ పురస్కారాలను ప్రముఖులైన డా. రంగాల శాంతి కృష్ణ ఆచార్య, సినీ నటుడు ఆర్.ఎస్. నంద, నటి రాధిక, బూట్ల రాజమల్లయ్య, కాసుల కిరణ్ కుమార్, సంస్థ జాతీయ అధ్యక్షుడు పోలోజ్ రాజ్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా బుధవారం జమ్మికుంట పట్టణంలోని చాణిక్య డిగ్రీ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర బీసీ ఉద్యోగ సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు దబ్బేట రవీందర్ ఆధ్వర్యంలో అవార్డు గ్రహీతలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దబ్బేట రవీందర్ మాట్లాడుతూ..., వివిధ రంగాల్లో సేవలందించిన వారికి గుర్తింపుగా మహానంది జాతీయ పురస్కారాలు ప్రదానం చేయడం అభినందనీయమని, ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన తెలుగు వెలుగు సాహితీ వేదికకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో కాసుల కిరణ్ కుమార్, బొజ్జ వేణు, దొడ్డె కిరణ్ కుమార్, సైదాబాద్ ఉపసర్పంచ్ ఉప్క మల్ల తిరుపతి, పాత ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలి

**- వరి, మొక్కజొన్న పంటలను పరిశీలన**

**- కెనాల్ కాలువ నీళ్లు ఆపడంతో ఎండిన పంటలు**

**- అధికారులతో ఫోన్ లో మాట్లాడిన మున్సిపల్ చైర్మన్**

**మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్**



**జమ్మికుంట, ఏప్రిల్ 01 ( ప్రజాజ్యోతి ):**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని గ్రామాలకు నీరు అందించే 9ఆర్15 కెనాల్‌ను ప్రతి సంవత్సరం కంటే ఈసారి ముందుగానే మూసివేయడంతో వందల ఎకరాల్లో పంటలు నీరులేక ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ సంబంధిత డీఈ, ఈఈ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి కనీసం ఏప్రిల్ 10 వరకు కెనాల్ నీరు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ అంశాన్ని స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, జిల్లా కలెక్టర్‌కు నివేదించి రైతులకు నీటి సరఫరా జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇటీవల వాతావరణ మార్పులతో వచ్చిన గాలిదుమారాలకు దెబ్బతిన్న వరి, మొక్కజొన్న పంటలను ఆయన పరిశీలించారు. పంట నష్టాన్ని వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకెళ్లి, రైతులకు ప్రభుత్వ పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ ఎగిత సుజాత అశోక్, దయ్యాల శ్రీనివాస్, కొమ్ము అశోక్, కొమ్ము నరేష్, మహేష్, ఓదెలు, సుధాకర్, రమేష్ తదితరులు

## అనాథాశ్రమానికి విరాళం అందజేసిన కలాధర చైర్మెన్

**కథలాపూర్, ఏప్రిల్ 1(ప్రజాజ్యోతి):**
స్థానికంగా సేవా కార్యక్రమాల్లో ముందుండే కలాధర గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మెన్ గడ్డం భూమారెడ్డి మరోసారి తన మనసున్నతిని చాటుకున్నారు. సమాజంలోని నిరాధారులకు తోడ్పాటుగా ఆయన గోదావరిఖనిలోని అనాథాశ్రమానికి విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఇటీవల ఆశ్రమాన్ని సందర్శించిన స్కూల్ చైర్మెన్ అక్కడి పిల్లలతో కొంతసేపు గడిపి వారి అవసరాలు తెలుసుకున్నారు. ఆశ్రమ నిర్వహణకు అవసరమైన ఆహారం, దుస్తులు మరియు ఇతర అవసరాల కోసం రూ.50 వేలను నగదు రూపంలో విరాళం అందించారు. ఈ సందర్భంగా బుధవారం స్కూల్ ఆవరణలో ఆశ్రమానికి నగదును అందజేశారు. చైర్మెన్ గడ్డం భూమారెడ్డి మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయం చేయాలని, అనాథ పిల్లల భవిష్యత్తు కోసం అందరూ కలసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆశ్రమ నిర్వాహకులు చైర్మెన్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాతో సన్మానించారు. విద్యార్థులకు సర్టిఫికెట్లు, మేమోంటోలను అందజేశారు. ఇలాంటి సహాయాలు పిల్లల అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ కమలాకర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇటుకబట్టిలోని చిన్నారులకు టేక్ హోమ్ రేషన్ అందజేత

### పత్తిపాక సర్పంచ్ మాందాల శ్రావణి హరీష్

**ధర్మారం,ఏప్రిల్1(ప్రజా జ్యోతి న్యూస్):**

మండలంలోని పత్తిపాక రెండవ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం మూడేళ్ళలోపు వయసు ఇటుకబట్టి కార్మికుల పిల్లలు నలుగురికీ టేక్ హోమ్ రేషన్ పౌష్టికాహారాన్ని కనకదుర్గ బ్రిక్స్ నిర్వాహకులు బద్దం మోహన్ రెడ్డి తో కలిసి గ్రామ సర్పంచ్ మాందాల శ్రావణి హరీష్ అందించారు.అలాగే ఒక గర్భిణీని మరియు ఒక ప్రీ ప్రైమరి పిల్లవాడిని అంగన్వాడీ కేంద్రంలో నమోదు చేయించారు.ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ ప్రభుత్వం చిన్న పిల్లలకు,బాలింతలకు, గర్భినులకు మంచి పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాల్ని, పాలు,బాలామృతం,గుడ్లను అందిస్తుందని అర్హులైన ప్రతీ ఒక్కరూ క్రమం తప్పకుండా తీసుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని అన్నారు. అలాగే ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరినీ క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రానికి పంపి ప్రీ ప్రైమరి విద్యను అభ్యసించేలా తల్లిదండ్రులు కృషిచేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అక్కపెల్లి వినోద,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి



మల్లన్న,ఉపాధ్యాయులు శ్రీలత, శారద, సునీల్, అరుణశ్రీ,ఆశా కార్యకర్తలు జలజ, సరిత, మమత , ఏలేటి లచ్చిరెడ్డి,ఆయా తొర్తి మల్లమ్మ, తల్లిదండ్రులు, విద్యార్థులు, ఇటుకబట్టి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మండేపల్లిలో దొడ్డి కొమరయ్య విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ

**తంగళ్ళపల్లి ఏప్రిల్ 1(ప్రజా జ్యోతి)**

తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలో తొలి తెలంగాణ సాయుధరైతంగా పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య విగ్రహా ప్రతిష్టాపన మండేపల్లి గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ గాధగోని సాగర్ మాట్లాడుతూ నిజం సర్కార్ కు విష్ణుర్ రామచంద్ర రెడ్డి దొరలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య అని అతని త్యాగ ఫలితం వల్లనె తెలంగాణ సాయుధ రైతంగా పోరాటం మరింత పుంజుకుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గొల్ల కురుమ సంఘ సభ్యులు కాసాని శ్రీనివాస్ ముద్దాల,పరుశరాములు,అమర గొండ మొండయ్యా,ఎనుగుల మహేష్,ఒగ్గు దేవయ్య,జగ్గాని జెలందర్,అమరగొండ ప్రభుదాస్,గుంటి శ్రీను, అమర గొండ ప్రశాంత్,ఏగుర్ల ఎల్లయ్య,బండి రాజు,రాగి పల్లి రఘుపతి రెడ్డి,రాగిపల్లి ప్రతాపరెడ్డి,రాగిపల్లి కృష్ణారెడ్డి,నక్క రవి,అసని మైపాల్ రెడ్డి,కొండయ్య, పెద్దయ్య,శశి, ఆనంద్,మల్లవ్వ,



బాబాయ్,కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద వ్యక్తి ని తహశీల్దార్ ఎదుట బైండోవర్ చేసిన పోలీసులు

**జమ్మికుంట, ఏప్రిల్ 1 (ప్రజాజ్యోతి):**

జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామ శివారులో అనుమానాస్పదంగా తిరుగుతున్న మధ్యప్రదేశ్‌కు చెందిన వ్యక్తిని గ్రామస్తుల సహకారంతో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గ్రామానికి చెందిన ల్యాదెళ్ళ కవిత అనే మహిళ మొక్కజొన్న చేనుకు నీరు పెడుతున్న సమయంలో, అక్కడ ఓ వ్యక్తి ఉండటాన్ని గమనించి భయంతో కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు చేరుకున్నారు. అతన్ని పట్టుకునే ప్రయత్నంలో ఆ వ్యక్తి పరారయ్యాడు. ఈ విషయాన్ని మహిళ తన భర్తకు తెలియజేయడంతో, అతను మరికొందరితో కలిసి గాలింపు చేపట్టాడు. మొదట ఆచూకీ లభించకపోయినా, సమీపంలోని ఇంటి సీసీ కెమెరాలను పరిశీలిస్తుండగా, కెనాల్‌లో దాక్కున్న ఆ వ్యక్తి బయటకు రావడంతో గ్రామస్తులు పట్టుకొని పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న ఎస్ఐ సతీష్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని, ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద ఉన్న సంచిని తనిఖీ చేయగా ఆధార్ కార్డు, మామిడికాయ, స్ప్రే బాటిల్, కత్తెర, మహిళలు ఉపయోగించే వస్తువులు లభించాయి.

పోలీసుల ప్రకారం, ఆ వ్యక్తి పేరు ప్రమోద్ (50), మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని తండోలి జిల్లా గడసరి గ్రామానికి చెందినవాడు. అతనికి మానసిక స్థితి



సరిగా లేకపోవడంతో, తహసీల్దారు ముందు బైండోవర్ చేసినట్లు టౌన్ సీఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు.


# మండేపల్లిలో దొడ్డి కొమరయ్య విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ

**తంగళ్ళపల్లి ఏప్రిల్ 1(ప్రజా జ్యోతి)**



తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలో తొలి తెలంగాణ సాయుధరైతంగా పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య విగ్రహా ప్రతిష్టాపన మండేపల్లి గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ గాధగోని సాగర్ మాట్లాడుతూ నిజం సర్కార్ కు విష్ణుర్ రామచంద్ర రెడ్డి దొరలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య అని అతని త్యాగ ఫలితం వల్లనె తెలంగాణ సాయుధ రైతంగా పోరాటం మరింత పుంజుకుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గొల్ల కురుమ సంఘ సభ్యులు కాసాని శ్రీనివాస్ ముద్దాల,పరుశరాములు,అమర గొండ మొండయ్యా,ఎనుగుల మహేష్,ఒగ్గు దేవయ్య,జగ్గాని జెలందర్,అమరగొండ ప్రభుదాస్,గుంటి శ్రీను, అమర గొండ ప్రశాంత్,ఏగుర్ల ఎల్లయ్య,బండి రాజు,రాగి పల్లి రఘుపతి రెడ్డి,రాగిపల్లి ప్రతాపరెడ్డి,రాగిపల్లి కృష్ణారెడ్డి,నక్క రవి,అసని మైపాల్ రెడ్డి,కొండయ్య,పెద్దయ్య,శశి, ఆనంద్,మల్లవ్వ,బాబాయ్,కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.


# ఎమహిళల అభ్యున్నతి లక్ష్యం

**మల్యాల, ఏప్రిల్ 01, ప్రజా జ్యోతి :**



వ ం వి ా ళ ల ం ఆర్థికంగా ఎదగడానికి మహిళా సంఘాలు ఎ ం త ా గ ా న ో తోడ్పడుతున్నాయని మహిళల అభ్యున్నతి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మేడిపల్లి సత్యం అన్నారు. బుధవారం మల్యాల మండలం ఓబులాపూర్ గ్రామంలో నూతన మహిళా సంఘ భవనానికి గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. 20 లక్షల అంచనా వ్యయంతో ఓబులాపూర్ గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శంకుస్థాపన చేయడం చాలా సంతోషంగా ఉందని గ్రామస్తులు తెలియజేశారు.

# ఎవేములవాడ రాజన్న దేవస్థానంలో నూతన డీఈఓగా బాధ్యతలు స్వీకారం

**వేములవాడ,ఏప్రిల్1: ప్రజాజ్యోతి**



వేములవాడలోని దక్షిణ కాశిగా పేరుగాంచిన తెలంగాణ అతిపెద్ద దేవాలయం శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం నూతన డీఈఓగా భాస్కర్ ఈరోజు బాధ్యతలు స్వీకరించారు.దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు రాజన్న ఆలయంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.తర్వాత స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు వారికి ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో ఎల్.రమాదేవి స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు, అర్చకులు, వేద పండితులు పాల్గొన్నారు.

# ముందస్తు ఆస్తి పన్ను చెల్లింపులో 5శాతం రాయితీ



**జమ్మికుంట,ఏప్రిల్01 ( ప్రజాజ్యోతి ) :**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో ఆస్తి పన్ను చెల్లింపుదారులను సకాలంలో చెల్లింపులు చేయడానికి రాష్ట్ర మున్సిపల్ శాఖ ఆదేశాల మేరకు ఆస్తి పన్నులు 5 శాతం రాయితీ కల్పించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రస్తుత సంవత్సరపు ఆస్తి పన్నుపై 01 ఏప్రిల్ 2026 నుండి ఈ నెల చివరి వరకు అమలులోకి వచ్చేలా 5% రాయితీని అందుబాటులో ఉన్నట్లు ఆయన తెలిపారు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

# ఎవృద్ధులకు అండగా కరీంనగర్ పోలీసులు

**కరీంనగర్ క్రైం,ఏప్రిల్ 01,ప్రజాజ్యోతి:**



అనాథలుగా బాధపడుతున్న ముగ్గురు వ్యక్తులకు కరీంనగర్ రూరల్ పోలీసులు ఆదర్శంగా నిలిచారు,జగిత్యాల జిల్లా మెట్టుపల్లి మండలం వెల్లుల్ల గ్రామానికి చెందిన శ్రీరామ్ అంజయ్య (75), పెద్దపల్లి జిల్లా మంథని నివాసి బూర్గు రాజయ్య (80), కరీంనగర్ జిల్లా దేశరాజుపల్లి గ్రామానికి చెందిన అవుదుర్తి సతీష్ (45)లు తిండి లేక ఇబ్బందులు ఎదుర్కొంటూ,ఆరోగ్యం క్షీణించిన స్థితిలో ఉన్నట్లు సమాచారం అందడంతో పోలీసులు స్పందించారు.వారిని కరీంనగర్‌కు తీసుకువచ్చి ఆసుపత్రిలో చికిత్స అందించి, అనంతరం వారి సంరక్షణ కోసం విబి ఫౌండేషన్ (వీరబ్రహ్మేంద్ర అనాథ వృద్ధుల ఆశ్రమం)లో బుధవారం చేర్పించారు.ఈ సందర్భంగా వారిని శాలువాలతో సత్కరించి,తక్షణ అవసరాల కోసం మందులు,పండ్లు అందజేశారు.కరీంనగర్ జిల్లా రెడ్ క్రాస్ సెక్రటరీ ఉట్కూరి రాధాకృష్ణారెడ్డి పోలీసుల సేవలను అభినందిస్తూ,భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలకు రెడ్ క్రాస్ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.అనాథలు ఎవరైనా ఉంటే కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీఐ నిరంజన్ రెడ్డి,ఎస్సైలు నరేష్,లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు,

## సోన్నాయి టెంకం శివరామకృష్ణను. పరామర్శించిన. మాజీ. ఎం.పీ.పీ .గోపగోని సారయ్య గౌడ్



**కాల్వ శ్రీరాంపూర్ ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి)**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన. కాంగ్రెస్ పార్టీ .యూత్ మండల అధ్యక్షుడు . సోన్నాయి టెంకం.శివరామకృష్ణ. అనారోగ్యంతో .ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చారు .ఆయనను మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్. పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి. బుధవారం రోజున పరామర్శించారు. ఆరోగ్య బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఈయన వెంట .సర్పంచులు. బంగారు రమేష్ .జిన్న రామచంద్రారెడ్డి. ఆరెల్లి .రమేష్. మాజీ సర్పంచ్ మాదాసి సతీష్. మార్కెట్ కమిటీ డైరెక్టర్.ఎనుగంటి రవి. కాంగ్రెస్ పార్టీ నాయకుడు దాసరి నరేందర్ .తదితరులు ఉన్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



**మాజీ .ఎం.పీ.పీ .గోపగోని సారయ్య గౌడ్.**

**కాల్వ శ్రీరాంపూర్ ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి)**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని. పాండవుల గుట్ట సమీపంలో గల. నూతనంగా నిర్మించిన అయ్యప్ప దేవాలయంలో. అయ్యప్ప జయంతి ఉత్సవాలలో భాగంగా. మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ .బుధవారం రోజున ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు. గా జన వేణ.స దయ్య.సర్పంచ్ లు అరెల్లి.రమేష్. బంగారు రమే సు. మాజీ సర్పంచులు.సర్పంచులు మాదాసి సతీష్ .ఓరుగంటి కొమురయ్య. తదితరులు పాల్గొన్నారు.

## మినీ గురుకుల పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు

**రాయికల్, ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి)**




మండలంలోని ఓడ్డే లింగాపూర్ గ్రామం మినీ గురుకుల పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలను ఘనంగా జరిపారు. పాఠశాల ప్రధానోపాధ్యారాలు జె శ్రీలత మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వసతులు గురుకులాలకు అందిస్తుంది. ఎంతో శ్రద్ధతో బోధన స్టాఫ్ అందిస్తుంది. 11 మంది గురుకుల పరీక్షలు రాస్తే 11 సీట్లు మొదటి పేస్ లో రావడం చాలా సంతోషమని మాట్లాడారు. అనంతరం పిల్లలు ఆదివాసి గోండి . బంజారా జానపద సంప్రదాయ డాన్స్ తో అలరించారు. కార్యక్రమంలో సర్పంచ్ మాలోత్ తిరుపతి ఉప సర్పంచ్ లు శంకర్ నాయక్. సూర్య హౌసింగ్ ఎఇ దిలీప్ వివిధ గ్రామాల సెక్రటరీలు సాయి కృష్ణ రాకేష్ వినోద్ . నాయకులు ధరణిధర్ రావ్ నాగుల మహేష్ లింగారెడ్డి రచయిత గాయకుడు గంగాధర్ నాయక్ పిల్లల తల్లితండ్రులు . తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# లక్ష్యాలకు దూరమైన ఆర్జీ-3

**- మెగా ఓసీతోనే బొగ్గు ఉత్పత్తిపై యజమాన్య ఆశలు**



**రామగిరి, ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి) :**

ఆర్జీ-3 ఏరియాలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు వరుసగా తగ్గిపోవడం సింగరేణి సంస్థ పనితీరుపై తీవ్రమైన సందేహాలను రేకెత్తిస్తుండగా, గణాంకాలు పరిశీలిస్తే ప్రణాళికా లోపాలు, గనుల అసమాన పనితీరు, విస్తరణ పనుల నిలిచిపోవడం వంటి కారణాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి; 2025-26 ఆర్థిక సంవత్సరంలో మొత్తం ఉత్పత్తి 58 మిలియన్ టన్నుల వద్దే ఆగిపోవడం, కుదించిన లక్ష్యాన్నికూడా చేరుకోలేకపోవడం సంస్థకు పెద్ద దెబ్బగా మారింది; ప్రత్యేకంగా రామగుండం-3 ఏరియాలో 65 లక్షల టన్నుల లక్ష్యానికి గాను కేవలం 49.40 లక్షల టన్నులు (76%) మాత్రమే నమోదు కావడం, ఓబీ వెలికితీతలో 67% వద్దే నిలిచిపోవడం ఉత్పత్తి సామర్థ్యం పూర్తిగా వినియోగించలేకపోయిన దానికి నిదర్శనంగా నిలుస్తోంది; గనుల వారీగా చూస్తే ఓసీపీ-1 గనిలో ఉత్పత్తి కేవలం 57% వద్దే ఆగిపోవడం తీవ్ర వెనుకబాటును చూపిస్తుండగా, ఓసీపీ-2 గని మాత్రం 98% లక్ష్యాన్ని సాధించి కొంత మేర సమతౌల్యం తీసుకురావడానికి ప్రయత్నించినా మొత్తం ఏరియా పనితీరును నిలబెట్టలేకపోయింది. ఇదే సమయంలో ఓబీ వెలికితీతలో ఓసీపీ-1 107% సాధించడం, ఓసీపీ-2 82% వద్ద ఆగిపోవడం విభాగాల మధ్య సమన్వయ లోపాన్ని బహిర్గతం చేస్తోంది; మరోవైపు భారీ అంచనాలతో ప్రారంభమైన అడ్రియాల ప్రాజెక్ట్ ఏడాది మొత్తం కేవలం 11% ఉత్పత్తి నమోదు కావడం ప్రణాళికా వైఫల్యానికి స్పష్టమైన ఉదాహరణగా నిలుస్తోంది. ఈ పరిస్థితులకు ప్రధాన కారణంగా గనుల విస్తరణ పనులు ఆగిపోవడం, కొత్త ప్యానెల్‌ల అభివృద్ధిలో ఆలస్యం, సమర్థవంతమైన పర్యవేక్షణ లేకపోవడం వంటి అంశాలు నిలుస్తుండగా, దీర్ఘకాలిక ప్రణాళికలో లోటు ఉన్నట్టు స్పష్టమవుతోంది.

**మెగా ఓసి పైన ఆశలు :**

ఈ నేపథ్యంలో రాబోయే కాలంలో ఉత్పత్తి లోటును పూడ్చుడానికి రామగుండం మెగా ఓసీ ప్రాజెక్ట్‌పై యాజమాన్యం ఆశలు ఉన్నట్టు సమాచారం. ఎందుకంటే భారీ స్థాయి ఓపెన్‌కాస్ట్ గని అమలులోకి వస్తే అధిక సామర్థ్యంతో బొగ్గు ఉత్పత్తి పెంచడం సాధ్యమవుతుందని భావిస్తున్నారు. అయితే ఇదే సమయంలో భూసేకరణ, పర్యావరణ అనుమతులు, స్థానికుల పునరావాస సమస్యలు వంటి కీలక అంశాలు ఇంకా పరిష్కారం కాకపోవడం ప్రాజెక్ట్ భవిష్యత్తుపై అనిశ్చితిని పెంచుతోంది. ప్రస్తుతానికి ఉన్న గనుల పనితీరును మెరుగుపరచకుండా, నిలిచిపోయిన విస్తరణలను పూర్తి చేయకుండా కేవలం మెగా ఓసీపై ఏర్పాటు సరైన వ్యూహమా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మొత్తంగా చూస్తే ఆర్జీ-3 ఏరియాలో ఉత్పత్తి క్షీణత తగ్గ తక్షణ చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో కూడా ఇదే పరిస్థితి కొనసాగి సంస్థ ఆర్థిక స్థితి, ప్రతిష్టపై తీవ్రమైన ప్రభావం పడే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

## జాతీయ స్థాయి ఐడియాథాన్‌లో నాచుపల్లి జేఎన్టీయూ విద్యార్థుల సత్తా

**- రాష్ట్రస్థాయిలో తృతీయస్థానం**

**కొడిమ్యాల, ఏప్రిల్ 01,(ప్రజాజ్యోతి):**

తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్), ఎస్ బ్యాంక్ సంయుక్తంగా నిర్వహించిన జాతీయ స్థాయి ఐడియాథాన్ ఐ4టిఎస్ 2.0లో నాచుపల్లి జేఎన్టీయూ విద్యార్థులు సత్తా చాటారు."ఎర్లీ డిటెక్షన్ సపోర్ట్ సిస్టమ్ ఫర్ బ్రీస్ట్ క్యాన్సర్" అనే వినూత్న ప్రాజెక్ట్‌తో రాష్ట్ర స్థాయిలో తృతీయ స్థానం దక్కించుకున్నారు.

రొమ్ము క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించే విధంగా రూపొందించిన ఈ ప్రాజెక్ట్ ప్రోటోటైప్ పరీక్షల్లో 97 శాతం ఖచ్చితత్వాన్ని సాధించడం విశేషం. వరంగల్‌లోని కిట్స్‌లో జరిగిన తొలి దశతో పాటు ఆన్‌లైన్ రౌండ్లలోనూ జట్టు అద్భుత ప్రదర్శన కనబరిచి న్యాయనిర్ణేతల ప్రశంసలు అందుకుంది.

విజేతల బృందంలో సీఎస్ఈ నాలుగో సంవత్సరం విద్యార్థులు డి.మోక్షజ్ఞ, చి.సాయిప్రియ, మూడో సంవత్సరం విద్యార్థులు కె.పాల్ దినకర్, ఎ.అఖిల్ ఉన్నారు. ఈ విజయానికి గుర్తింపుగా ఎస్ బ్యాంక్ అప్రిషియేషన్ అమౌంట్ గా రూ.40 వేల నగదు బహుమతి అందించారు.ప్రిన్సిపాల్ డా. జి. నర్సింహ, వైస్ ప్రిన్సిపాల్ డా. కె. శ్రీనివాస్, టీపీవో డా. బి. సతీష్ కుమార్ విద్యార్థులను అభినందించారు.



## అంగన్వాడీలో బాలామృతం పంపిణీ చేసిన సర్పంచ్ మల్లేష్ గౌడ్



**ఎండపల్లి, ఏప్రిల్, 01, ప్రజా జ్యోతి,**

ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలో బుధవారం రోజున అంగన్వాడి సెంటర్ 2,లో గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ పిల్లలకు బాలామృతం,గుడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,పిల్లలకు వయసుకు తగ్గ పౌష్టిక ఆహారాన్ని అందజేయాలని అంగన్వాడి టీచర్ కు సూచించారు. ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల వరకు ఉన్న పిల్లలకు ఒక బాలామృతం అలాగే 16 గుడ్లు ప్రతి నెలకి. పంపిణీ చేస్తున్న విషయం విదితమే,అనంతరం సర్పంచ్ మల్లేష్ గౌడ్ ను ఘనంగా సన్మానించారు,ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ భూసారపు భూలక్ష్మి, సహాయకురాలు బాయిగారి కవిత,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు,

## "మా భూమి మాకు ఇప్పించండి"

**కథలాపూర్, ఏప్రిల్ 1(ప్రజాజ్యోతి):**



మండల పరిధిలోని బొమ్మెన గ్రామం 59 సర్వే నెంబరులోని భూములను తమకు ఇప్పించాలని బాధితులు నిరసన వ్యక్తం చేశారు. కథలాపూర్ మండలం బొమ్మెన గ్రామానికి చెందిన మాదిగ యువజన సంఘం సభ్యులకు 59 సర్వే నెంబరులో తమకు చెందిన 8 ఎకరాల 13 గుంటల అసైన్డ్ భూమిని అక్రమంగా అదే గ్రామానికి చెందిన అప్పటి పట్వారీ భూమాచారి పేరుపైన పట్టా చేసుకున్నారని మాదిగ యువజన సంఘం సభ్యులు ఆరోపించారు. అసైన్డ్ భూమిని అక్రమంగా పట్టా చేసుకున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు సర్వే నెం 59 వద్ద ర్యాలీ నిర్వహించి, నినాదాలు చేశారు. తమకు కేటాయించిన భూమిని ఇతరులు అక్రమంగా స్వాధీనం చేసుకోవడం అన్యాయమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా "మా భూమి మాకు ఇప్పించండి" అంటూ సర్వే నెం 59 భూమి వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పొడేటి అర్జున్ మాట్లాడుతూ, అసైన్డ్ భూములు పేదలకు జీవనాధారమని, వాటిని రక్షించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్, ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేశామని సంబంధిత అధికారులు వెంటనే విచారణ జరిపి, అక్రమ పట్టాదారులపై కఠిన చర్యలు తీసుకుని భూమిని అసలు లబ్ధిదారులకు అప్పగించాలని కోరారు. లేని పక్షంలో నిరసనలు ఆకాశాన్ని అంటుతాయని బహిరంగంగా హెచ్చరించారు. కార్యక్రమంలో మాదిగ యువజన సంఘం నాయకులు అధ్యక్షుడు బాలే తరుణ్, ఉపాధ్యక్షులు బాలే నరహరి, మండల అధ్యక్షుడు బాలే శోభన్ బాబు, గ్రామ అధ్యక్షుడు బాలే నారాయణ, జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు పొడేటి అర్జున్, బాలే నీలకంఠం, బాలే మహేష్, గంగాధర్, శ్రీహరి, తూర్తి గణేష్, తుర్తి పున్నమయ్య, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అనాథాశ్రమానికి విరాళం అందజేసిన కలాధర చైర్మెన్



**కథలాపూర్, ఏప్రిల్ 1(ప్రజాజ్యోతి):** స్థానికంగా సేవా కార్యక్రమాల్లో ముందుండే కలాధర గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మెన్ గడ్డం భూమారెడ్డి మరోసారి తన మనసున్నతిని చాటుకున్నారు. సమాజంలోని నిరాధారులకు తోడ్పాటుగా ఆయన గోదావరిఖనిలోని అనాథాశ్రమానికి విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఇటీవల ఆశ్రమాన్ని సందర్శించిన స్కూల్ చైర్మెన్ అక్కడి పిల్లలతో కొంతసేపు గడిపి వారి అవసరాలు తెలుసుకున్నారు. ఆశ్రమ నిర్వహణకు అవసరమైన ఆహారం, దుస్తులు మరియు ఇతర అవసరాల కోసం రూ.50 వేలను నగదు రూపంలో విరాళం అందించారు. ఈ సందర్భంగా బుధవారం స్కూల్ ఆవరణలో ఆశ్రమానికి నగదును అందజేశారు. చైర్మెన్ గడ్డం భూమారెడ్డి మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయం చేయాలని, అనాథ పిల్లల భవిష్యత్తు కోసం అందరూ కలసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆశ్రమ నిర్వాహకులు చైర్మెన్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాతో సన్మానించారు. విద్యార్థులకు సర్టిఫికెట్లు, మేమొంటోలను అందజేశారు. ఇలాంటి సహాయాలు పిల్లల అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ కమలాకర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# “మా భూమి మాకు ఇప్పించండి”

**- మాదిగ యువజన సంఘం సభ్యుల నిరసన**




**కథలాపూర్, ఏప్రిల్ 1(ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని బొమ్మెన గ్రామం 59 సర్వే నెంబరులోని భూములను తమకు ఇప్పించాలని బాధితులు నిరసన వ్యక్తం చేశారు. కథలాపూర్ మండలం బొమ్మెన గ్రామానికి చెందిన మాదిగ యువజన సంఘం సభ్యులకు 59 సర్వే నెంబరులో తమకు చెందిన 8 ఎకరాల 13 గుంటల అసైన్డ్ భూమిని అక్రమంగా అదే గ్రామానికి చెందిన అప్పటి పట్వారీ భూమాచారి పేరుపైన పట్టా చేసుకున్నారని మాదిగ యువజన సంఘం సభ్యులు ఆరోపించారు. అసైన్డ్ భూమిని అక్రమంగా పట్టా చేసుకున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు సర్వే నెం 59 వద్ద ర్యాలీ నిర్వహించి, నినాదాలు చేశారు. తమకు కేటాయించిన భూమిని ఇతరులు అక్రమంగా స్వాధీనం చేసుకోవడం అన్యాయమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా “మా భూమి మాకు ఇప్పించండి” అంటూ సర్వే నెం 59 భూమి వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పొడేటి అర్జున్ మాట్లాడుతూ, అసైన్డ్ భూములు పేదలకు జీవనాధారమని, వాటిని రక్షించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్, ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేశామని సంబంధిత అధికారులు వెంటనే విచారణ జరిపి, అక్రమ పట్టాదారులపై కఠిన చర్యలు తీసుకుని భూమిని అసలు లబ్ధిదారులకు అప్పగించాలని కోరారు. లేని పక్షంలో నిరసనలు ఆకాశాన్ని అంటుతాయని బహిరంగంగా హెచ్చరించారు. కార్యక్రమంలో మాదిగ యువజన సంఘం నాయకులు అధ్యక్షుడు బాలే తరుణ్, ఉపాధ్యక్షులు బాలే నరహరి, మండల అధ్యక్షుడు బాలే శోభన్ బాబు, గ్రామ అధ్యక్షుడు బాలే నారాయణ, జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు పొడేటి అర్జున్, బాలే నీలకంఠం, బాలే మహేష్, గంగాధర్, శ్రీహరి, తుర్తి గణేష్, తుర్తి పున్నమయ్య, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తాటిపల్లిలో దొంగల బీభత్సం..

**ఒకేరాత్రి 12 వ్యవసాయ మోటర్లు మాయం..**

**రైతులకు 3.60 లక్షల పైగా భారీ నష్టం....**

**పట్టించుకోని పోలీసులు..!**



**జగిత్యాల రూరల్,ఏప్రిల్1(ప్రజాజ్యోతి):** జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి గ్రామ శివార్లలో దొంగలు రెచ్చిపోయారు. రక్షణ కల్పించాల్సిన పోలీసులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటంతో కేటుగాళ్లు పండగ చేసుకుంటున్నారు. ఒకే రాత్రి ఏకంగా 12 మంది రైతులకు చెందిన వ్యవసాయ మోటర్లను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లడం స్థానికంగా కలకలం రేపుతోంది. సుమారు రూ. 3.60 లక్షలకు పైగా ఆస్తి నష్టం సంభవించడంతో రైతులు లబోదిబోమంటున్నారు.

తాటిపల్లి గ్రామ శివార్లలోని పొలాల వద్ద దొంగలు పక్కా ప్లాన్‌తో ఈ దోపిడీకి పాల్పడ్డారు. బాధితులు నిరటి వెంకటేష్,బోడకుంట ప్రశాంత్, బొలిశెట్టి గంగారెడ్డి (సుతారి) తో పాటు మరో తొమ్మిది మంది రైతులకు చెందిన మోటర్లను ధ్వంసం చేసి, లోపల ఉన్న విలువైన రాగి వైరు (కాపర్) మరియు ఇతర పరికరాలను ఎత్తుకెళ్లారు. పంటలు చేతికి వచ్చే తరుణంలో ఇలా జరగడంతో నీటి సరఫరా లేక పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.



**గాలికి వదిలేసిన గస్తీ..**

**పోలీసుల తీరుపై మండిపాటు....**

గత కొంతకాలంగా ఈ ప్రాంతంలో దొంగతనాలు జరుగుతున్నా, పోలీసులు సరైన నిఘా పెట్టకపోవడమే ఈ భారీ చోరీకి కారణమని రైతులు మండిపడుతున్నారు. రాత్రి వేళల్లో పోలీసుల గస్తీ నామమాత్రంగానే ఉందని రైతులు ఆరోపిస్తున్నారు. గతంలో కూడా ఘటన జరిగి బాధితులు రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా, అధికారులు దర్యాప్తులో జాప్యం చేస్తున్నారని, కేవలం కేసు నమోదుతోనే సరిపెడుతున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ఉన్నతాధికారులు స్పందించాలి....**

“అప్పులు చేసి కొన్న మోటర్లు మాయమైతే మేము ఎలా బతకాలి?” అని బాధితులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా పోలీస్ యంత్రాంగం స్పందించి, తాటిపల్లి శివార్లలో గస్తీ పెంచాలని రైతులకు నష్టం చేకూర్చిన దొంగలను తక్షణమే అరెస్ట్ చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

# మంత్రి అడ్లూరి జన్మదినం సందర్భంగా పాదయాత్ర

**ప్రత్యేక పూజలు చేసిన సర్పంచ్ కందికట్ల అమృత రాజేష్**



**ఎండపల్లి, ఏప్రిల్ 01, ప్రజా జ్యోతి**

తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ జన్మ దినం సందర్భంగా ధర్మపురి నియోజకవర్గ వ్యాప్తంగా వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ జన్మదిన సందర్భంగా జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని గోడిసెల పేట గ్రామ సర్పంచ్ కందికట్ల అమృత రాజేష్ వారి స్వగ్రామం గోడిసెల పేట నుండి కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయానికి పాదయాత్రగా బయలు దేరారు, ఈ సందర్భంగా కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ పేరు మీద ప్రత్యేక పూజలు చేశారు,అనంతరం, సర్పంచ్ కార్యకర్తలు మంత్రి ,ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామి వారికి మొక్కులు చెల్లించుకొన్నారు.

# అంగన్వాడీలో బాలామృతం పంపిణీ



**ఎండపల్లి, ఏప్రిల్, 01, ప్రజా జ్యోతి,**

ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలో బుధవారం రోజున అంగన్వాడి సెంటర్ 2,లో గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ పిల్లలకు బాలామృతం,గుడ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,పిల్లలకు వయసుకు తగ్గ పౌష్టిక ఆహారాన్ని అందజేయాలని అంగన్వాడి టీచర్ కు సూచించారు.ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల వరకు ఉన్న పిల్లలకు ఒక బాలామృతం అలాగే 16 గుడ్లు ప్రతి నెలకి. పంపిణీ చేస్తున్న విషయం విదితమే,అనంతరం సర్పంచ్ మల్లేష్ గౌడ్ ను ఘనంగా సన్మానించారు,ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ భూసారపు భూలక్ష్మి, సహాయకురాలు బాయిగారి కవిత,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు,

## జగిత్యాల జిల్లాలో వడగళ్ల వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించిన :మంత్రి అడ్లూరి



**గొల్లపెల్లి ఏప్రిల్ 01 ప్రజాజ్యోతి**
ఇటీవల కురిసిన ఆకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు యుద్ధ ప్రాతిపాదికన అంచనాలు తయారు చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు బుధవారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం బీరాజు పల్లి గ్రామంలో ఆకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను మంత్రి లక్ష్మణ్ కుమార్ వ్యవసాయ అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఆకాల వర్షాలకు జగిత్యాల జిల్లాలో 6160 ఎకరాల్లో మామిడి పంట, 1029 ఎకరాల్లో వరి 1520 ఎకరాల్లో మొక్కజొన్న, 581 ఎకరాల్లో నువ్వు పంటలు దెబ్బ తిన్నట్లు అధికారులు ప్రాథమిక అంచనా వేశారని మంత్రి తెలిపారు పంటలు నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం చెల్లించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి తెలిపారు పెట్టుబడులు పూర్తయి పంట చేతికి వచ్చే సమయంలో ఇలా నష్టపోవడం చాలా బాధాకరమని మంత్రి అన్నారు అధికారులు నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం వచ్చే విధంగా అంచనాలు రూపొందించి నివేదికను పంపించాలని మంత్రి ఆదేశించారు

## కాషాయమయంగా కొండగట్టు

**- కాలినడకనా కొండగట్టు చేరుకున్న స్వాములు**

**- దారి పొడవునా మజ్జిగ మంచినీళ్ల పంపిణీ**



**మల్యాల, ఏప్రిల్ 01, ప్రజా జ్యోతి :**
తెలంగాణ ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలలో ఒకటైన చొప్పదండి నియోజకవర్గం మల్యాల మండలంలోని కొండగట్టు ఆంజనేయస్వామి క్షేత్రం కాషాయ మయంగా మారింది. చిన్న జయంతిని పురస్కరించుకొని దీక్ష స్వాములు రాష్ట్ర నలుమూలల నుండి కొండగట్టుకు బుధవారం చేరుకున్నారు. కోరిన కోరికలు తీర్చి కొంగు బంగారమయ్యే కొండగట్టు ఆంజనేయస్వామి క్షేత్రంలో భక్తులు బారులు తీరారు. భక్తుల రాకకు తగ్గట్లు తగు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ప్రత్యేక పర్యవేక్షణలో కట్టుదిట్టమైన భద్రతతో భక్తుల వసతికి తగ్గట్లుగా అధికారులకు పలు సూచనలు చేస్తున్నారు. ఈ మూడు రోజుల పండగకు భక్తుల రాకతో దారులు రద్దీగా మారాయి.

**- కాలినడక కొండగట్టు చేరుకున్న దీక్ష స్వాములు**

కొండగట్టు ఆంజనేయ స్వామికి దీక్ష తీసుకున్న స్వాములు తమ గ్రామాల నుండి కాలినడకన గుట్ట పైకి చేరుకొని దర్శనం చేసుకుంటే తాము కోరిక నా కోరికలు తీర్చుతాడని ప్రగాఢ నమ్మకం ఉంది. ఆ నమ్మకానికి అనుగుణంగా దీక్ష తీసుకున్న స్వాములు కాలినడకన మంగళవారం బయలుదేరి బుధవారం కొండగట్టు గుట్ట పైకి చేరుకున్నారు. రాష్ట్రం నలుమూలల నుండి ఎండను వానను లెక్కచేయకుండా తాము కాలినడకన రామనామ స్మరణ హనుమాన్ జపం చేస్తూ కొండగట్టు చేరుకుంటున్నారు. బుధవారం రాత్రి కొండగట్టులో బస చేసి గురువారం ఉదయం నుండి మాల విరమణ పూర్తి చేసుకొని స్వామివారిని దర్శించుకోనున్నట్లు భక్తులు దీక్షాపరులు తెలుపుతున్నారు.

**- దారిపొడువున మజ్జిగ మంచినీళ్ల పంపిణీ**

హనుమాన్ దీక్ష తీసుకున్న స్వాములు బయట హోటల్లో గాని ఇతర ప్రాంతాలలో నీటిని తినే తిను బండారాలను ముట్టరు. ఇట్టి విషయం తెలిసిన హనుమాన్ భక్తులు దీక్ష స్వాములకు దారి పొడవున మజ్జిగ, మంచినీటి పంపిణీ, అల్పాహార వితరణ స్టాళ్లను ఏర్పాటు చేసి ఉచితంగా స్వాములకు అందజేశారు.

# కొండగట్టులో చోటు చేసుకున్న అపశృతి

**- వాతావరణ మార్పు వల్లే ఆ ఘటన**

**మల్యాల,ఏప్రిల్ 01, ప్రజా జ్యోతి :**
కొండగట్టు అంజన్న ఆలయ సమీపంలో బుధవారం ఉదయం అపశృతి చోటుచేసుకుంది. భక్తుల సౌకర్యార్థం ఆలయ అధికారులు ఏర్పాటు చేసిన చలువ పందిర్లు ఉదయం ఒక్కసారిగా కూలడంతో భక్తులు షాక్ గురయ్యారు. కోనేరు పక్కన మునుల గృహకు సమీపంలో చలువ పందిర్లు కూలడంతో పక్కన ఉన్న వైర్లు తెగడం జరిగింది. ఆ సమయంలో విద్యుత్ ట్రిప్ కావడంతో భక్తులకు ప్రమాదం తప్పినట్లు ఘటన స్థలంలో ఉన్న భక్తులు తెలిపారు. అధికారుల పర్యవేక్షణ లోపం కాంట్రాక్టర్ అలసత్వం వల్లనే ఈ ప్రమాదం జరిగినట్లు కొందరు భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. భక్తులు స్వల్ప గాయాలతో బయటపడినట్లు తెలుస్తోంది. ఇట్టి విషయంపై ఆలయ అధికారులను సంప్రదించగా బుధవారం ఉదయం ఈదురు గాలులు ఎక్కువ వేయడం వల్లనే చలువ పందిర్లు కూలినట్లు వారు తెలిపారు. వాతావరణ మార్పు వల్లనే చలువ పందిర్లు కూలినట్లు తక్షణమే పునర్నిర్మాణం చేయనున్నట్లు భక్తుల



సౌకర్యాలకు ఏలాంటి ఆటంకం కలగకుండా చూసుకుంటామని ఆలయ ఈవో అంజన రెడ్డి తెలియజేశారు.

## మహిళల అభ్యున్నతి లక్ష్యం

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**మల్యాల, ఏప్రిల్ 01, ప్రజా జ్యోతి :**
మహిళలు ఆర్థికంగా ఎదగడానికి మహిళా సంఘాలు ఎంతగానో తోడ్పడుతున్నాయని మహిళల అభ్యున్నతి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని



చేస్తుందని మేడిపల్లి సత్యం అన్నారు. బుధవారం మల్యాల మండలం ఓబులాపూర్ గ్రామంలో నూతన మహిళా సంఘ భవనానికి గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. 20 లక్షల అంచనా వ్యయంతో ఓబులాపూర్ గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శంకుస్థాపన చేయడం చాలా సంతోషంగా ఉందని గ్రామస్తులు తెలియజేశారు.

## కొండాపూర్ లో వైభవంగా సీతారామచంద్రస్వామి ఊరేగింపు

**కొండ చుట్టూ ఎడ్లబండ్ల ప్రదక్షిణ..**

**పోటెత్తిన భక్తజనం**

**మేడిపల్లి, ఏప్రిల్ 1ప్రజా జ్యోతి**
మేడిపల్లి మండల పరిధిలోని కొండాపూర్ గ్రామంలో వెలసిన సీతారామచంద్రస్వామి ఉత్సవాలు బుధవారం అత్యంత వైభవంగా ప్రారంభం అయ్యాయి. పౌర్ణమి వేడుకల్లో భాగంగా నిర్వహించనున్న స్వామివారి ఊరేగింపులో భక్తులు వేలాదిగా తరలివచ్చారు.ఈ వేడుకల్లో ప్రధాన ఘట్టమైన ఎడ్లబండ్ల ప్రదక్షిణ కనువిందుగా సాగింది. భక్తులు తమ ఎడ్లబండ్లను అందంగా అలంకరించి, స్వామివారితో కలిసి కొండ చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు. డప్పు వాయిద్యాలు, భజన కీర్తనల మధ్య ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక ఉత్సాహంతో కొనసాగింది. ఈ అరుదైన దృశ్యాన్ని వీక్షించేందుకు పరిసర గ్రామాల నుండి సైతం ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావడంతో కొండాపూర్ పురవీధులన్నీ భక్తజనసందోహంగా మారాయి.

నేడు రాత్రి రథోత్సవం:
పౌర్ణమి పురస్కరించుకుని ఆలయంలో స్వామివారికి విశేష అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. స్వామివారిని ప్రత్యేక



పుష్పాలంకరణతో ముస్తాబు చేసి ఈ రాత్రికి అత్యంత భక్తిశ్రద్ధల మధ్య రాథోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా గ్రామస్తులు, వాలంటీర్లు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.